

16లో..

# వందశాతం ఓటింగ్ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 09, డిసెంబర్ 2025 16 పేజీలు


- అమాయక ఆదివాసీ అభ్యర్థుల చేత ఇసుకలో ఉపాధి కల్పిస్తానని బహిరంగా వాగ్దానాలు..
- గిరిజన హక్కులను కాలరాస్తూ ఓట్ల ప్రచారం
- అధికార ప్రతిపక్ష పార్టీల రాజ్యాంగ విరుద్ధనిర్ణయాలు
- కాంగ్రెస్ బిఅర్ఎస్ మండల నాయకుల తీరు దొందూ దొందే
- ఊసరవెల్లిని మరిపిస్తున్న రాజకీయ పార్టీలు
- ఆదివాసీల్లో అసంతృప్తి జ్వలలు రేపుతున్న రాజకీయ పార్టీల తీరు
- ప్రధాన పార్టీల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆదివాసీ యువత
- స్వతంత్ర అభ్యర్థులకు పట్టంకట్టే దిశలో ఆదివాసీ గూడెల్లో సమాలోచన




# ఓట్ల కోసం గిరిజన, గిరిజనేతరుల మధ్య చిచ్చు!

వెంకటాపురం, ప్రభాతవార్త : గ్రామపంచాయతీ ఎన్నికల సమరం గిరిజన గ్రామాల్లో అగ్గిరాజేస్తోంది.అధికార కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీలు కుల సమీకరణాలను అడ్డం పెట్టుకొని స్థానిక గిరిజన పల్లెలలో గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి, ఒకరిపై ఒకరిని ఉసిగొలుపుతూఓట్ల రణం సాగిస్తున్నారు.ఓట్ల కోసం గిరిజన గిరిజనేతరుల మధ్య చిచ్చు రేపుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ప్రచారం సాగిస్తు పబ్బం గడుపుకోవాలని యోచన చేస్తున్నారు. గిరిజన గిరిజనేతరుల మధ్య ఓట్ల కోసం ఏర్పరచిన అగాథం ఎంతదూరంపోతుందో అని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సర్పంచ్ అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్,బిఅర్ఎస్ మండల నాయకుల కుళ్ళు కుతంత్రాల తీరు పై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

### ఏజెన్సీ ప్రాంతంలో రాజకీయ పట్టు కోసం గిరిజనులకు గాలం..

వెంకటాపురం మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో రాజకీయ పార్టీల మాటల గారడీలతో ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా హీటెక్కింది. ఏజెన్సీ ప్రాంతంలో రాజకీయ పట్టు కోసం గిరిజనులకు గాలం వేస్తున్నారు. స్థానికంగా ఉన్న ఇసుక క్వారీలు,

2 లో..

# ఉత్సాహం ఉన్నా.. నిరుత్సాహమే..

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

రాజకీయ పార్టీలకతీతంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు జెండాల నీడలోనే సాగుతున్నాయి. పార్టీల నాయకులు, పార్టీ సానుభూతిపరులు, అనుచరులను పోటీలో నిలిపారు. ఆక్కడ వరకు బాగానే ఉన్నా కానీ పోటీ చేసే అభ్యర్థులకు 'కరెన్సీ కష్టాలు' వెంటాడుతున్నాయి. పోటీ చేసే అభ్యర్థులకు చేతిలో చిల్లిగవ్వ లేక అవస్థలు పడుతున్నారు. పల్లెల్లో ముఖ్యంగా ఈ పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. రాజకీయ పార్టీలైతే ప్రోత్సహిస్తున్నాయి కానీ కరెన్సీ కి గ్యారెంటీ ఇవ్వడం లేదు. రాజకీయాలంటే మక్కువ




- పంచాయతీ అభ్యర్థులకు కరెన్సీ కష్టాలు..!?
- చేతిలో నగదు లేక అవస్థలు పడుతున్న అభ్యర్థులు..
- అమ్మకానికి స్థిరాస్తులు..అప్పుల కోసం పరుగులు...
- పైసా పుట్టకపోవడంతో తీవ్ర గందరగోళం..
- భూములు అమ్మలేక కుదువ పెడుతున్న వైనం

2 లో..



# అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

16లో..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న అధికారికంగా నిర్వహించే"తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం" సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు

# ఓట్ల కోసం గిరిజన, గిరిజనేతరుల మధ్య చిచ్చు

(మొదటి పేజీ తరువాయి..)

మొరం క్వారీలపై కన్నేసారు. ఈ క్రమంలోఈ పల్లె పోరు హోరా హోరీలో కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీలు ఊసరవెల్లినీ తలపిస్తున్నాయి.ఈ పార్టీల రాజకీయ చదరంగంలో ఆదివాసీలు సమిదలు అవుతున్నారు.

**అధికార ప్రతిపక్ష పార్టీల తీరిపై గిరిజన యువత కన్నెర్ర..**

ఏజెన్సీలో సర్పంచ్ అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ బిఆర్ఎస్ మండల నాయకుల పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎప్పుడెప్పుడు గిరిజన చట్టాలను తుదముట్టించాలని గుంట నక్కల్లా ఎదురు చూస్తున్న రాజకీయ పార్టీలు స్థానిక ఎన్నికలను అదునుగా చేసుకున్నాయి. ఏజెన్సీలో సర్పంచ్ అభ్యర్థులు ఎస్టీ రిజర్వుడు చేయగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మండల నాయకులు గిరిజనేతరులను వివాహం చేసుకున్న గిరిజన మహిళలకు అధిక మొత్తంలో సర్పంచ్ సీట్లు కేటాయించడం పట్ల మండలం లోని గిరిజనుల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల విధానాల పట్ల ఒక వైపు ఆదివాసీ సంఘాలు మరోవైపు ఆదివాసీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది.నువ్వా నేనా అంటూ ఓటర్లను ప్రలోభాలతో గాలమేస్తున్నారు.అర్హత లేని కొందరిని అభ్యర్థులుగా నిర్ణయించడంతో పార్టీలతో సంబంధంలేని స్వతంత్ర అభ్యర్థులను ఎన్నుకొని అధికార,ప్రతి పక్ష పార్టీలకు బుద్ధి చెప్పాలని ఆదివాసీ యువత నిర్ణయాలు తీసుకుంటున్నట్టు కనపడుతోంది.ఇదే జరిగితే ఏజెన్సీలో ప్రధాన రాజకీయ పార్టీలకు ఉనికి లేకుండా పోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.రాజ్యాంగ బద్ధంగా ఏర్పడ్డ రాజకీయ పార్టీలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా వెంకటాపురం మండల కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారం ఉండడడంతో గిరిజనులను అగ్రహానికి గురిస్తోంది.రాజ్యాంగ బద్ధంగా గిరిజనులకు సంక్రమించిన హక్కులను గిరిజనేతరులకు కేటాయిస్తాం అనే విధంగా.. గిరిజనేతరుల ఓట్లకు ఎరవేస్తున్నట్లు కనపడుతోంది.ఎవరి హక్కులు వారే అనుభవించాలనే రాజ్యాంగం పేర్కొంటుంటే.. అందుకు విరుద్ధంగా వెంకటాపురం మండలంలోని కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు తీరు ఉందని ఆదివాసి యువత కన్నెర్ర చేస్తున్నారు.

**పెసా చట్టాన్ని ఉల్లంఘిస్తానని ఆదివాసీ అభ్యర్థుల చేత బహిరంగ ప్రమాణాలు..**

ఆదివాసీలకు రక్షణగా ఉన్న పెసా, ఎల్ టి ఆర్ చట్టాలు గిరిజనేతరుల అక్రమాలకు అడ్డుగా మారినాయి. పెసా చట్టం ద్వారా ఆదివాసీలకు స్వయం ఉపాధి ఇసుక ద్వారా లభిస్తోంది. ఈ ఉపాధి పై కన్నేసిన రాజకీయ పార్టీలు ఎలాగైనా గిరిజనేతరులకు అప్పనంగా కట్టబెట్టాలని కుట్ర పన్నాయి. ఈ కుట్రలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలను ఆసరాగా చేసుకొని అమాయక ఆదివాసీలకు సర్పంచ్ పదవులను ఎరగా చూపుతున్నారు. ఈ కుట్రలో అన్ని వ్యవస్థల భాగస్వామ్యం ఉన్నట్టు ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. గిరిజనేతరుల ఓట్లు కావాలి అంటే వారికీ కూడా పెసా చట్టం ద్వారా వచ్చే లారీలకు పట్టాలు కట్టే పనిని ఇస్తానని ఎన్నికలకు ముందే సర్పంచ్ అభ్యర్థి చేత బహిరంగ ప్రమాణాలు, హామీలు ఇప్పిస్తున్నారు. రానున్న రోజుల్లో ఎల్ టి ఆర్ చట్టం కూడా వంచనకు గురి అయ్యే ప్రమాదం ఉందని బుద్ధి జీవులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

**పెట్టుబడుల పేరుతో ఏజెన్సీలో జోరుగా ఓట్ల రాజకీయాలు..**

అప్పులు కట్టాలి లేదా మాకు బానిసగా ఉంటూ పార్టీ జెండాలు మోయాలి అంటూ గిరిజన గ్రామాల పై పెత్తందారులు హుకుం జారీ చేస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది. తమ చెప్పు చేతల్లో ఉండాలి అంటూ గిరిజన గ్రామాల పై పెత్తందారి వ్యవస్థను నడిపిస్తూ బెదిరిపులతో గిరిజన ఓట్లు దండుకుంటున్నారు. పెసా, ఎల్ టి ఆర్ చట్టాలు వీరి చేతుల్లో చిత్తు అవుతున్నాయని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరులు వడ్డీ వ్యాపారాలు చేయడం ఎల్టిఆర్ చట్ట విరుద్ధం. కానీ వెంకటాపురం మండలంలో కొందరు గిరిజనేతరులు అమాయక ఆదివాసీల అవసరాలను ఆసరాగా చేసుకోని వ్యాపారం చేస్తూ అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి దీని చాటున ఆదివాసీలను తమ రాజకీయ అవసరాలకు వాడు కుంటున్నారు.

దీనితో ఏజెన్సీలో ఫర్టిలైజర్ షాపులు, వడ్డీ వ్యాపారాలు గిరిజనేతరుల రాజకీయ ఎదుగుదలకు సోపానాలుగా మారిపోయాయి.ఫర్టిలైజర్ షాపులు రాజకీయ కేంద్రాలుగా మార్చుకొని ఆదివాసీల పై అజమాయిషి చేస్తున్నారు. చట్ట వ్యతిరేకం గా వ్యాపారాలు కొనసాగిస్తూ అప్పుల పేరుతో ఆదివాసీలను తమ గుప్పిట్లో పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నారు.చట్ట విరుద్ధంగా సాగుతున్న పురుగుమందుల వ్యాపారాలు నిలుపుదల చేయాలనీ ఉన్నత స్థాయి వ్యవసాయ అధికారులకు ఆదివాసీ సంఘాలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవడం లేదని ఆదివాసీ సంఘాలు విమర్శిస్తున్నాయి.కొందరి ఆర్థిక, రాజకీయ అవసరాలుగా మార్చుకున్న పురుగు మందుల షాపులను మూసివేయాలని త్వరలోనే ఉద్యమం చేస్తామని ఆదివాసీ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

**ఏజెన్సీలో ఓటుతో కాంగ్రెస్,బిఅర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి : పర్షిక.సతీస్,ఆదివాసీ సంక్షేమపరిషత్ ములుగు జిల్లా కన్వీనర్.**

రాజ్యాంగ బద్ధంగా గిరిజనులకు చెందాల్సిన సర్పంచ్ పదవులు అడ్డదారిలో గిరిజనేతరులకు అంట గడుతున్నారు. ఇది రాజ్యాంగ వ్యతిరేఖ చర్య దీన్ని ఆదివాసీ సంఘాలు ఖండిస్తున్నాయి..కాంగ్రెస్ ,బిఅర్ఎస్ పార్టీలు అదివాసిలకు వ్యతిరేక నిర్ణయాలు ఆదివాసీ ప్రజలు గమనిస్తున్నారు.రాజ్యాంగం పై అవగాహన లేని నాయకులు కాంగ్రెస్,బి అర్ ఎస్ పార్టీల్లో రాజకీయ పదవులు అనుభవిస్తున్నారు.



ఈ నాయకుల తప్పుడు నిర్ణయాలతో గిరిజనులకు చారిత్రాత్మక అన్యాయం జరుతుంది. రాజ్యాంగ బద్ధంగా మా గిరిజనుల హక్కుల కోసం ఆదివాసీ జాతిని చైతన్యం చేసి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్తాం.

**ఆదివాసీలను అవమాన పరిచేల రాజకీయ పార్టీలు సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక..?**

**కాకా గోపాల్ ,ఆలుబాక గ్రామం.**



అర్హత కలిగిన ఆదివాసీలకు సర్పంచి సీట్లు కేటాయించకుండా ఆదివాసీలను కాంగ్రెస్ పార్టీ కించపరుస్తూ ఉన్నది.

అర్హత లేని వారికి సీట్లు ఇవ్వడాన్ని మేము ఒప్పుకోము. వెంకటాపురం మండలంలో సర్పంచ్ అభ్యర్థుల ఎంపికలో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు.ఆదివాసీ గ్రామాల్లో రాజకీయ పార్టీల వైఖరిని ఓటుతో సమాధానం ఇస్తాం.అర్హత లేని వారికీ సర్పంచి సీట్లు కేటాయిస్తే న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తాం.

# ఉత్సాహం ఉన్నా.. నిరుత్సాహమే...!

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నవారు ఏదోవిధంగా డబ్బులు సమకూర్చుకుంటుండగా మరికొందరైతే నేతలపైనే భారం వేసుకొని ఉన్నారు. ప్రతి గ్రామంలోనూ పోటీ అనివార్యమైనా చోట హోరాహోరీ ప్రచారం నడుస్తోంది. తొలి విడత పోలింగ్‌కు కేవలం నాలుగు రోజులే ఉండడంతో ఓటర్లను తమ బుట్టలో వేసుకునేందుకు నయానో, భయానో తమవైపు తిప్పుకునేందుకు పైసలతో ముడిపడింది. దీంతో డబ్బులు చేతిలో సరిపడా స్థాయిలో అందుబాటులో లేక గందరగోళంలో కొట్టుమిట్టాడుతున్నారు. అందివచ్చిన అవకాశాన్ని చేజిక్కించుకునేందుకు ఎంతకైనా సరే తెగించేందుకు పలువురు సిద్ధమవుతున్నారు. డబ్బులు పోగు చేసుకునేందుకు అప్పుల కోసం తిరుగుతుండగా వారికి ఎక్కడికి వెళ్లినా చేదు అనుభవమే ఎదురౌతుంది. పెద్ద గ్రామ పంచాయతీల్లో లక్షల వ్యవయంతో జరుగుతోంది. ఈ సారి మరింత పెరిగే వీలుండడంతో భూమి కాగితాలు కుదువు పెట్టి అప్పులు తెచ్చుకుంటున్నారు. అప్పులిచ్చే వారికి సర్పంచ్ ఎన్నికలు భారీ స్థాయిలో ఆదాయాన్ని సమకూర్చుతోంది. పంచాయతీ ఎన్నికల్లో గెలిచినా తర్వాత రాజకీయంగా ప్రభావితం చేసి రుణాలు కట్టకపోతే తమ పరిస్థితి ఏంటి..? అన్న కోణంలోనూ కొంతమంది వడ్డీవ్యాపారులు మొఖం చాటేస్తున్నారు.

**-ఆచితూచి అడుగులు...**

సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసే వారంతా ఆచితూచి అడుగులు వేయాలని దెబ్బతిన్న తాజా మాజీ సర్పంచ్‌లు సూచిస్తున్నారు. తమలాంటి దుస్థితిని తెచ్చుకోవద్దని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామ పంచాయతీలకు చిల్లిగవ్వ నిధులు రాలేదు. కేంద్ర సర్కార్ నుంచి రావాల్సిన నిధులు ఎక్కడికక్కడా నిలచిపోయాయి. రెండేళ్లుగా పాలకవర్గాలు లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి. దీంతో పంచాయతీ పోరులో గెలిచినా వారికి వెనువెంటనే భారీ ఎత్తున ప్రజా సమస్యలు ఎదురయ్యే వీలుంది. ప్రజలకు మంచి చేయాలనే తలంపుతో అప్పులు చేసి మరింత కుంగిపోవాల్సి వస్తుందనే అపాయాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. గ్రామాల్లో ఒకరిని చూసి మరొకరు దొడ్డిదారిలో ఓటర్లను వల వేయడం కోసం నెలరోజుల నుంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రియల్ ఎస్టేట్‌లో, ఇతర వ్యాపారాల్లో సంపాదించినా డబ్బుతో ఎగిరి దుంకుతున్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో ఖర్చు చేయడం పెద్ద కష్టమేమి కనిపించడం లేదు. కానీ సామాన్య జనాలకు తలకు మించిన భారంగా మారింది. నిక్కచ్చిగా ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చిన వారికే ఈ ఎన్నికల్లో పట్టం కట్టాలని ప్రజలంతా ఆశిస్తున్నారు. కానీ మందు, విందులు, డబ్బులు వెదజల్లే ప్రక్రియలో ఎవరు గెలుస్తారు..? అన్నది కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది.

**-ఉత్సాహం ఉన్నా నిరుత్సాహమే...**

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేద్దామన్న ఉత్సాహవం ఉన్నప్పటికీ కొందరి చేతిలో డబ్బుల్లేక నిరుత్సాహనికి గురవుతున్నారు. రిజర్వేషన్‌లు కలిసొచ్చినా కరెన్సీ లేక కళ్ళు తేతేస్తున్నారు.

తాజా మాజీలు సైతం పోటీకి సిద్ధమవుతున్నారు. మహిళలకు 33శాతంకు పైగా కేటాయించడంతో భార్యలను బరిలో నిలుపుతున్నారు. గతంలో ఫెండింగ్‌లో ఉన్న బిల్లులు రాబట్టుకునేందుకు పోటీలో ఉంటున్నారు. ఎలాగైనా పోటీ చేసి ప్రజలకు సేవ చేయడంతో పాటు పాత బిల్లులు తెచ్చుకోవచ్చనే అభిప్రాయంలో ఉన్నారు. పాత పరిచయాలతో తప్పని పరిస్తితుల్లో అప్పుల కోసం వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థులను ధీటుగా ఢీకొనాలంటే ఖర్చుకు వెనుకాడకూడదు. రోజూ వారీగా కూడా ఖర్చు బాగానే అవుతోంది. క్యాడర్‌ను కాఆపడుకోకుంటే ఆశించిన

ఫలితం తారుమారవుతుందని భయపడుతున్నారు. ప్రత్యర్థులను ఢీకొనేందుకు ఒకరికొకరు ధీటుగా ఖర్చు చేయాల్సిన పరిస్థితులు గ్రామాల్లో నెలకొన్నాయి. ఎంత చిన్న గ్రామమైనా ఖర్చు రూ.లక్షల్లోనే ఉంటుంది. పెద్ద పంచాయతీల్లోనైతే రూపాయలు పెద్ద ఎత్తునా లక్షలల్లో ఖర్చు అవుతుంది. ఏది ఏమైనా పోటీ చేసే అభ్యర్థులు ఎలా నెట్టుకొస్తారో వేచి చూడాలి మరి..!

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**జిల్లాలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ**

**గ్రానైట్ రంగం నిలబడితే వేల కుటుంబాలకు జీవనోపాధి**

**గ్రానైట్ పరిశ్రమల యాజమాన్యం వాతావరణం కాలుష్యం నివారణ జాగ్రతలు చేపట్టాలి**

**ఖమ్మం ఇండస్ట్రియల్ కాలనీలోని గ్రానైట్ యూనిట్లను సందర్శించి సమస్యలు పరిశీలించి, అవసరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్**

# పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయి

**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 8(ప్రభాతవార్త)**

గ్రానైట్ రంగం నిలబడితే వేల కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందని, త్వరలోనే పరిశ్రమ ప్రతినిధులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక ఖానాపురం లోని ఇండస్ట్రియల్ కాలనీ గ్రానైట్ పారిశ్రామిక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించి పరిశ్రమల స్థితిగతులను, పరిస్థితులను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పరిశీలించారు. పలు గ్రానైట్ యూనిట్లలో జరుగుతున్న ఉత్పత్తి, ప్రాసెసింగ్ పనులపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూనిట్ నిర్వాహకులు, పారిశ్రామిక వేత్తలు, కార్మికులతో కలెక్టర్ సంభాషిస్తూ పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు. విద్యుత్ ఛార్జీలు, ఎగుమతి సమస్యలు, మార్కెట్ డిమాండ్ తగ్గుదల, ముడి సామగ్రి రవాణా వ్యయాల పెరుగుదల వంటి పలు అంశాలపై కలెక్టర్ వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఉన్న గ్రానైట్ పరిశ్రమకు పునరుద్ధరణ మార్గాలు చూపించే దిశగా ప్రభుత్వం తరుపున అభివృద్ధికి ముందడుగు వేస్తున్నామన్నారు. పరిశ్రమల విస్తరింపు, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, మౌళిక సదుపాయాలు, భద్రతా చర్యలను అవసరమైన సహకారం అందించడానికి జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. పరిశ్రమల్లో నైపుణ్య అభివృద్ధి, ఉత్పత్తి ప్రమాణాల మెరుగుదల, మార్కెటింగ్ అవకాశాల విస్తరణ వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రానైట్ పరిశ్రమ జిల్లాలో వేలాది మంది కుటుంబాల జీవన ఆధారమని, పరిశ్రమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారం అందించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. పరిశ్రమ బలోపేతం ద్వారా జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరిగి స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. ఖమ్మం అభివృద్ధి కోసం గ్రానైట్ పరిశ్రమల పురోగతి అత్యవసరమని, ఈ ప్రాంత యువతకు పారిశ్రామిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి..
## అభివృద్ధికి పట్టం కట్టండి..

### కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ పిలుపు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త;;: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టి రెండు సంవత్సరాల ప్రజాపాలన దిగ్విజయంగా ముగించుకుని స్థానిక సంస్థల బలోపేతానికి ఎన్నికలు నిర్వహిస్తున్న ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో ప్రతి గ్రామానికి జరిగిన అభివృద్ధి అర్హులైన పేదలకు లబ్ది దృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్, బిజెపి పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధిలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సోమవారం పిలుపునిచ్చారు. వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేత మాజీ ఎంపిపి పల్లె రాజమల్లుగౌడ్, పలువురు మాజీ సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి ప్రణవ్ సమక్షంలో కండువాలు కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రజాపాలనను బలపరుస్తూ మాజీ ఉప సర్పంచ్ మారుముల్ల రాజేందర్, దళితసంఘాల నాయకుడు జీడి సమ్మయ్యలతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. అనంతరం ఒడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ నెల 11న కమలాపూర్ మండలంలో మొదటి దశలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలోని మర్రిపల్లి, మర్రిపల్లిగూడెం, వంగపల్లి, ఉప్పలపల్లి, అంబాల గ్రామాలలో కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ సుడిగాలిలా పర్యటించారు. గ్రామాలలో ప్రజలు ఒడితల ప్రణవ్‌కు అడుగడుగున ఘన స్వాగతం పలుకుతూ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గ్రామాలలో అశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వార్డు సభ్యులను, సర్పంచ్‌లను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉంటుందని, ఈ దఫాలో మరో మూడేళ్ల కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని, ఈ ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధికి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి చేరవేసే బాధ్యత తాను తీసుకుంటున్నానని ఒడితల ప్రణవ్ ఆయా గ్రామాల ప్రజలకు అభయం ఇచ్చారు.

**రెండేళ్లుగా మీ ఇద్దరి స్థానం ఎక్కడ..?**

గడిచిన రెండు సంవత్సరాలలో హుజూరాబాద్ నియోజకవర్గంలో గెలుపొందిన నాయకుడు, ఓటమిపాలైన నాయకుడు ఈ రెండేళ్లు ఎక్కడున్నారని, మీ ఇద్దరి వల్ల ఈ నియోజకవర్గానికి, ఈ ప్రాంత ప్రజలు జరిగిన ఉపకారమేమిటని పరోక్షంగా బిఆర్ఎస్, బిజెపి నేతలను ఒడితల ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం హుజూరాబాద్ వైపు వస్తున్నారని, ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి కౌశిక్‌రెడ్డి హుజూరాబాద్ గడ్డకు ఒక రూపాయి నిధులైన తీసుకొచ్చాడా..? అని ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డి తన వింత ప్రవర్తన వల్ల హుజూరాబాద్ నియోజకవర్గ పరువు తీస్తున్నాడని, గతంలో రెండేళ్ల ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా ఉండి హుజూరాబాద్‌కు ఏం చేయలేకపోయాడని, ఇప్పుడు ఎమ్మెల్యేగా రీల్స్ చేసుకుంటూ గడుపుతున్నాడని, ఎమ్మెల్యేనే ఏ అభివృద్ధి పనులు చేయనప్పుడు ఆ పార్టీ అభ్యర్థులు గ్రామాలకు ఏం అభివృద్ధి చేస్తారని ప్రణవ్ ప్రశ్నించారు.

**గడప గడపకు.. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం..**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా చేస్తూ వస్తున్నదని 10 ఏళ్ల అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తున్నదని, 10ఏళ్లలో ఇవ్వలేని రేషన్‌కార్డులను, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సన్నబియ్యం పంపిణీలాంటి పథకాలు ప్రజల్లోకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకువచ్చిందని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల సమయంలో లబ్దిదారులు భావోద్వేగానికి లోనవుతుంటే.. వారి ఆవేదనతో బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్ల వారితో అడుకుందని, అదిగో.. ఇదిగో.. ఇండ్లు ఇస్తామని చెప్పిన అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలతో ఓట్లు వేయించుకున్న బిఆర్ఎస్ నాయకులు, కనీసం కట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు ప్రజలకు ఇవ్వలేకపోయారని, వారి చేతకాని పనితీరును ప్రజలు అసహించుకుంటున్నారని ఒడితల ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల్సాని రమేష్, వంశీధర్, కుమారస్వామిలతో పాటు పలువురు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## రిజర్వేషన్ల పుణ్యమా..

**సర్పంచ్ పదవి సైడ్ అయిపోయింది... ఉప సర్పంచ్ పదవికి డిమాండ్ పెరిగింది..**

**చెక్ పవర్ ఉంది.. చేజారిపోనివ్వద్దు.. పట్టాలి ఉడుముపట్టు..**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత స్థానిక సంస్థలకు ఐదేళ్ల కాల పరిమితి ముగిసిపోయి మరో రెండేళ్ల గడిచిపోయినప్పటికి ఏడు సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్‌గిరికి పోటీచేయాలని కళ్లల్లో వత్తులు వేసుకుని ఏడేళ్లుగా ఎదురుచూసిన వేలాది మందికి రిజర్వేషన్ల పుణ్యమా అని మొదటి దఫా నోటిఫికేషన్‌లో ఆశలు రేకెత్తించిన న్యాయస్థానం జోక్యంతో రద్దు అయిపోయిన మొదటి దశ రిజర్వేషన్లు, రెండోవ దఫా రిజర్వేషన్లు వచ్చే సరికి సర్పంచ్‌గిరికి రిజర్వేషన్ల పుణ్యమా అని, ఆ పదవి సైడ్ అయిపోయింది. దీనితో గ్రామాలలో ఎదురుచూసిన ఆశావాహుల ఆశలు అడిఆశలు కావడంతో రేపు 11వ తేదిన, 14వ తేదిన, 17వ తేదిలలో జరుగుతున్న ఎన్నికలలో ఎక్కడ చూసిన సర్పంచ్ పదవికన్న ఉప సర్పంచ్ పదవిపై గ్రామపంచాయితీల్లో డిమాండ్ ఏర్పడింది. దీనికంతటికి కారణం గ్రామ సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్‌కు జాయింట్ చెక్ పవర్ ఉండడంతో ఉప సర్పంచ్‌గిరికి ఆశావాహులు పెరిగిపోయారు. గ్రామాలలో సర్పంచ్‌గిరికి రిజర్వేషన్లు కలిసిరాని చోట్ల ఇంత కాలంగా సర్పంచ్‌గా పోటీచేద్దామనుకున్న పలువురు అభ్యర్థులు వాళ్ల మంది మార్బలం, వారి కుల ఘణం, అధికంగా ఉన్న వార్డులలో వార్డు మెంబర్‌గా గెలిచి, ఉప సర్పంచ్ అవ్వాలని కరీంనగర్ జిల్లాలో 11న జరుగుతున్న మొదటి దశఎన్నికలతో పాటు జరుగనున్న మిగిత దశ ఎన్నికలలో సైతం లక్షల్లో డబ్బు ఖర్చు పెడుతూ, మద్యాన్ని ఏరులై పారేస్తున్నారు. ఎక్కడ ఖర్చుకు వెనుకాడడం లేదు. ఎస్సి, ఎస్టి జనరల్ రిజర్వేషన్ల స్థానాలలో ఉప సర్పంచ్ పదవికి ఆయా గ్రామాలలో విపరీతమైన పోటీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభాతవార్త విశ్లేషణలో వెల్లడైంది. ఏ గ్రామంలో చూసిన సర్పంచ్ పదవికి ఎంత డిమాండ్ ఉందో. అంతకుమించి ఉప సర్పంచ్ పదవి కోసం వార్డు మెంబర్ల మద్దతు కోసం గ్రామాలలో ఎన్నికలకు ముందే ఆ్యపండలు వేస్తున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కులగణం అధికంగా ఉన్న వార్డులలో ఒకరికొరు వార్డు మెంబర్‌గా గెలవడం కోసం సహకరించుకుంటున్నారు. ఒక్కొక్క వార్డు మెంబర్‌ను ఎన్నికలలో గెలిపించుకోవడం కోసం ఉప సర్పంచ్ ఆశిస్తున్న వారు వార్డుకు 50వేలు మొదలుకుని, 2లక్షల వరకు ఖర్చు చేయడానికి వెనుకాడడం లేదు. హుజూరాబాద్ నియోజకవర్గంలో కమలాపూర్ మండలంలో మొదటి దశలో జరుగనున్న సరనపంచ్ ఎన్నికలలో ఉప సర్పంచ్ పది కోసం ఆశవాహులు.. ఇప్పటి నుండే బేరసారాలు మొదలెట్టారు. ఎదిఏమైనప్పటికి మన గ్రామంలో మన వర్గానికి సర్పంచ్ గిరి చేజారిపోవడం కొంత లోటే అయినప్పటికి జాయింట్ చెక్ పవర్ ఉండడంతో ఈ పదవి చేజారిపోనివ్వద్దని, ఎంత ఖర్చుకైన భరించుకుని ఉడుంపట్టు పట్టాలని గ్రామాలలో ఉపసర్పంచ్ ఆశించే అభ్యర్థులు గ్రామాలలో తలమునకలు ఐపోతున్నారు.







## ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు...


వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామం మీదుగా మండలములోని



పోతిరెడ్డిపల్లి, కొండపాక ఇసుక రీచ్ ల నుండి లారీల ద్వారా సరఫరా జరుగుతుందని, లారీల ద్వారా విపరీతమైన దుమ్ము, దూళీ లేచి ఇండ్లల్లోకి ప్రవేశించడముతో మేము కనీసం శ్వాస తీసుకునే పరిస్థితి లేదని ఆగ్రహించిన గ్రామస్థులు లారీలను అడ్డుకోవడంతో ఎక్కడి లారీలు అక్కడే నిలవడంతో సమాచారం అందుకొన్న ఏఎస్ఐ వెంకట రెడ్డి సంఘటన స్థలానికి వారిని వారింప చేసి నీటిని స్ప్రే చేయిస్తామని చెప్పి వారికి హామీ ఇవ్వడంతో ధర్నా ను విరమించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు...

వీణవంక, ప్రభాత వార్త: సర్పంచ్ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీ కి ఒక్కొక్కరు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, రెండు సంవత్సరాలలో అభివృద్ధి చేసి చూపెట్టిన హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్



నాయకత్వాన్ని బలపరుస్తూ సోమవారం మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి పల్లె రాజమల్లు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజేందర్, దళిత సంఘాల నాయకుడు జీడి సమ్మయ్య, మాజీ వార్డ్ సభ్యులు, కుల సంఘాల నేతలు, పలువురు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు రాగా నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ పార్టీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, విజయపాల్ రెడ్డి, సదాశివ రెడ్డి, వద్దే పల్లి రాజగోపాల్, రాజేందర్ రెడ్డి, బావు ఐలయ్య, గట్టయ్య, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎస్ఐ ఆవుల తిరుపతి ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు గురించి, వాటి నుండి ఎలా తప్పించుకోవాలి, గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యతతో పాటు వ్యక్తిగత సమాచారంను సామాజిక మాధ్యమంలో ఉంచకూడ దని విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఒకవేళ ఎవరినైనా సైబర్ మోసానికి గురి చేసినట్లయితే గంట వ్యవధి లోపల 1930 కి కాల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.



# కాటారం వార్త

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మధుసూదన్

మహాముత్తారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ తనిఖీ చేసి, రికార్డు లను పరిశీలించారు. అనంతరం పెగడపల్లి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ని పరిశీలించి, కావలిసిన సదుపాయలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో జిల్లా ప్రొగ్రమింగ్ అధికారి డాక్టర్ సందీప్, డాక్టర్ దీప్తి, డీడీఎం మధుబాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

దుగ్గొండి, డిసెంబర్ 8, ప్రభాతవార్త




ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని రూరల్ సిఐ సాయిరమణ అన్నారు. మండలంలోని మహ్మదాపురం, తిమ్మంపేట గ్రామాలలో సోమవారం ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికలు జరుగుతాయన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సహకరించాలన్నారు. అల్లారులు జరుగకుండా చూసుకోవాలన్నారు. ఎంసిసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రావుల రణధీర్‌రెడ్డి, పోలీసులు కుమారస్వామి, మురళీ, రవీందర్ పాల్గొన్నారు.

## బోనం సమర్పించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట దంపతులు

మహాదేవపూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త



మహాదేవ్ పూర్ మండలం బెగులూరు గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జునస్వామి జాతరలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు పాల్గొని స్వామివారికి బోనం సమర్పించారు. గ్రామంలో రెండు రోజుల పాటు జాతర నిర్వహిస్తున్న క్రమంలో సోమవారం స్వామివారిని దర్శించుకుని బోనం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులను నిర్వాహకులు, ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాని అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్**

**ఎన్నికల నియమావళి పై ప్రజలకు అవగాహన**

మహాముత్తారం, డిసెంబర్ 8, ప్రభతవార్త



అడవి ముత్తారం పోలీసు వారి ఆధ్వర్యంలో మహా ముత్తారం మండలంలోని 24 గ్రామపంచాయతీలో త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు ప్రశాంతంగా తమ తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఉండాలని మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి గ్రామంలోని ఓటర్లు ఎలక్షన్ సిబ్బందికి, పోలీసు వారికి పూర్తిగా సహకరించాలని అన్నారు. ఇట్టి ఎన్నికల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు గుర్తించి వారిపైన చట్టపరంగా తీవ్రమైన చర్యలు తీసుకొనబడతాయన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో పోలీసు వారు గ్రామ కూడలి మీటింగ్ ఏర్పాటు చేసి వారికి వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**కొనుగోలు కేంద్రాల్లో రద్దీ, ఆలస్యం జరగవద్దు..**

**పీక్ సీజన్ లో ప్రత్యేక నిఘా బృందాలు పర్యటించాలి..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



జిల్లాలో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అధికంగా వచ్చే అవకాశం ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, సంబంధిత విభాగాల సిబ్బంది ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పౌర సరఫరాలు, సహకార, డిఆర్డీఏ, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో ఇప్పటి వరకు 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న సందర్భంగా రైతుల నుండి వరి కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వరి రాబడి గరిష్ట స్థాయికి చేరుతున్న ఈ సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ, ఆలస్యం జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కేంద్రాలకు తెస్తున్న వరిలో తేమ శాతం ప్రతిరోజు పరిశీలించి రిజిష్టర్ లో నమోదులు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీలు, తూకాలు, రిజిస్టర్లు ఇతర సామగ్రి సిద్ధంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు జరిగిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేస్తే 24 గంటల్లో రైతులకు డబ్బులు జమ చేయబడతాయని, ట్యాబ్ ఎంట్రీలో జాప్యం చేయొద్దని స్పష్టం చేశారు. పీక్ సీజన్ సమయంలో ప్రత్యేక నిఘా బృందాలు ఫీల్డ్‌లో నిరంతరం పర్యటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డీఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్లది కీలకపాత్ర

**పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రాస్‌రూట్ స్థాయిలో జరిగే ఎన్నికలని, ఈ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మైక్రో అబ్జర్వర్లకు పోలింగ్ విధులు, ఓట్ల లెక్కింపు విధానాలపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి నిర్వహించిన శిక్షణా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఫణీంద్ర రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు విధులు అత్యంత ముఖ్యమైనవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ప్రతి చర్యను నిశితంగా పరిశీలించాలనీ, అయితే ఏ పరిస్థితుల్లోనూ పోలింగ్ నిర్వహణలో జోక్యం చేసుకోకూడదని ఆయన సూచించారు. నియమావళి ప్రకారం తమ విధులను కచ్చితంగా నిర్వర్తించి, ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు గమనిస్తే వెంటనే ఉన్నతాధికారులకు నివేదించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. 28 అంశాలతో కూడిన నివేదికను సీల్డ్ కవర్ లో అందచేయాలని ఆయన తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ ఈ మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత ముఖ్యమని చెప్పారు. 52 మంది సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పోలింగ్ లోకేషన్లు వారిగా సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో గమనించిన అంశాలపై మైక్రో అబ్సర్వర్లు సీల్డ్ కవర్ లో నివేదిక అందచేయాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్సర్వర్లు విదులపై అవగహన. కల్పించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వ్యవ పరిశేలకులు రవి, డిపిఓ శ్రీలత, ఎల్డిఎం తిరుపతి, డీఈఓ రాజేందర్, మాస్టర్ ట్రైనర్లు ఎం రామయ్య, ఎన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత ఎన్నికల ప్రచారానికి తెర..!

## నేటి సాయంత్రం నుండి సైలెన్స్ పీరియడ్ అమల్లోకి రాక

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



గ్రామ పంచాయతీ మెదటి విడత ఎన్నికలకు నేడు మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి ఆయా మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కాలంలో బయట నుండి వచ్చిన వ్యక్తులు సంబంధిత గ్రామ పంచాయతీ పరిధిలో ఉండకూడదని తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంగం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల నోడల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంగం మార్గదర్శకాలు పాటించాలని ఆయన స్పష్టంచేశారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ప్రతి అభ్యర్థి గెలుపు కోసమే పని చేయాలి

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మహాదేవపూర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిందని, పల్లె ప్రగతికి బాటలువేసిందనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మద్దతు పర్చిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో గులాబీ కండువా వేసుకుంటే ఆదరిస్తూ ఆశీర్వదిస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఇప్పటికి గులాబీ కండువా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేయూలో నోబుల్ ప్రైజ్ డే సెలబ్రేషన్ నిర్వహణ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ స్టూడెంట్ అఫైర్స్ డీన్ కార్యాలయ ఆధ్వర్యంలో ఈనెల 9 -10 మధ్య రెండు రోజుల నోబెల్ ప్రైజ్ డే సెలబ్రేషన్స్" నిర్వహిస్తున్నట్టు, ఇందులో భాగంగా మొదటి రోజు ఈనెల 9వ తేదిన ఉదయం 10గంటల నుంచి 11.30గంటల మధ్య కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ లో నోబెల్ కెమిస్ట్రీ దిస్కవేరీస్ ట్రాన్స్ఫార్మింగ్ సైన్సు అండ్ సొసైటీ", డిపార్టుమెంటు అఫ్ బయో టెక్నాలజీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, బోటనీ, జువాలజీ, ఫార్మసీ లో నోబెల్ దిస్కవేరీస్ ఇన్ హ్యూమన్ హెల్త్", డిపార్టుమెంటు అఫ్ ఫిజిక్స్ లో హౌ నోబెల్ ప్రైజ్ డిస్కవరీ ఇన్ ఫిజిక్స్ షేప్ అవర్ మోడరన్ వరల్డ్", డిపార్టుమెంటు అఫ్ ఎకనామిక్స్ హౌ నోబెల్ ప్రైజ్ డిస్కవరీ ఇన్ ఎకనామిక్స్ ట్రాన్స్ఫార్మ్ సొసైటీస్", డిపార్టుమెంటు అఫ్ ఇంగ్లీష్ లో "నోబెల్ లరేట్స్ ఇన్ లిటరేచర్ : వాయిసెస్స్ దట్ చెంజేడ్ ది వరల్డ్" పోస్టర్ ప్రెజెంటేషన్, వకృత్వ పోటీలు నిర్వహిస్తునట్టు స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# బాధితులకు సత్వర నయం జరిగేలా చర్యలు చేపట్టాలి

## జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్వీకరించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 6 గురి అర్జీదారులను వ్యక్తిగతంగా కలుసుకున్నారు. వారి సమస్యలను వివరంగా తెలుసుకొని, సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే ద్వారా పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు. స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వినతులను నమోదు చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించేలా సూచనలు జారీ చేశామని పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యతగా పనిచేస్తున్నట్లు ఎస్పీ స్పష్టం చేశారు.

# ప్రొ రాజేంద్రనాథ్ మృతికి కేయూ జంతుశాస్త్ర విభాగం నివాళి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ జంతుశాస్త్ర విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా. రాజేంద్రనాథ్ శనివారం ఉదయం హైదరాబాద్‌లోని తన స్వగృహంలో అనారోగ్య కారణంగా మృతి చెందిన విషయం చాలా బాధాకరమని జంతుశాస్త్ర విభాగం అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ జంతుశాస్త్ర విభాగంలో విభాగాధిపతి ప్రొఫెసర్ వెంకయ్య ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రొఫెసర్ డా.రాజేంద్రనాథ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకయ్య మాట్లాడుతూ, డా. రాజేంద్రనాథ్ 30సంవత్సరాలకు పైగా కాకతీయ యూనివర్సిటీలో సేవలు అందించారని, 2005 సంవత్సరంలో పదవీ విరమణ చేశారని అన్నారు. ఆయన పరీక్షల విభాగం కంట్రోలర్‌గా, యూనివర్సిటీ లైబ్రరీ ఇన్‌ఛార్జిగా, జంతుశాస్త్ర విభాగాధిపతిగా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా వివిధ బాధ్యతలు నిర్వర్తించి విశిష్ట సేవలు అందించారన్నారు. ఈ శ్రద్ధాంజలి కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు ప్రొఫెసర్ సమిత, ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి, ప్రొఫెసర్ ఈసం నారాయణ, వృక్షశాస్త్ర విభాగానికి చెందిన డా. ఆశీర్వాదం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థులకు ఐసీటీ అండ్ ఇన్ఫోసిస్ సర్టిఫికెట్స్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8 ప్రభాతవార్త :

ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఐసీటీ అండ్ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి "ఎంప్లాయబిలిటి ట్రైనింగ్" బీఎఫ్ఎస్ఐ కోర్స్ (బ్యాంకింగ్, ఫైనాన్స్, సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) "ప్రీమియర్ బ్యాంకర్"లో బీకాం విద్యార్థులు విజయం సాధించి ఐసీటీ అండ్ ఇన్ఫోసిస్‌కి సంబంధించిన సర్టిఫికెట్లను పొందారు. బీకాం ఫైనల్ ఇయర్‌కి చెందిన మొత్తం 65మంది విద్యార్థులు ఈ సర్టిఫికెట్లు పొందారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎల్. జితేందర్ విద్యార్థులకు తన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇందులో చాలామంది విద్యార్థులు ఎ+ గ్రేడ్ సాధించారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, డా.స్వామి షాడ, డా.సాయి శరణ్, డా.బక్కి శ్రీనివాస్, డా.ఏ.సునీత, డా.మయూరి శ్రీవాత్సవ, అజ్మీర రాజేష్ పాల్గొన్నారు.




# స్వచ్ఛ విద్యాలయ పురస్కార్‌కు పర్వతగిరి జిల్లా పరిషత్ పాఠశాల

పర్వతగిరి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్ని సౌకర్యాలను కలిగియుండి హరిత ఎవ్వ స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ జిల్లాస్థాయిలో 8 పాఠశాలలో ఒకటిగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీకి ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ, బాల బాలికల టాయిలెట్స్ పరిశుభ్రత,అమ్మాయిల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించడం,పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడం మా పాఠశాల రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడానికి దోహద పడిందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ ప్రకటించిన ఎనమిది పాఠశాలలో మన పర్వతగిరి మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల, యుపిఎస్ రోల్లకల్లు పాఠశాలలు రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడం పట్ల మండల విద్యాశాఖ గారి గాయపులింగారెడ్డి గారు హర్షణ వ్యక్తం చేశారు. రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయ బృందాలను అభినందించారు.

# ములుగు కలెక్టర్, ఎస్పీ, ఫారెస్ట్ ఆఫీసర్లను కలిసిన ఆర్టీసీ

## వరంగల్ ఆర్.ఎండి

సెంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

సోమవారం వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను రాబోవు మేడారం జాతర 2026 సందర్భంగా మర్యాదపూర్వకంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఏఎస్, ములుగు ఎస్పి కేకన్ సుధీర్ రామ్నాథ్ ఐపీఎస్ ని, మరియు ములుగు ఫారెస్ట్ రేంజ్ అధికారి కిషన్ జాదవ్ ఐ.ఎఫ్.ఎస్ లను కలిసి మేడారం జాతరకు సంబంధించి ఆర్టీసీ చేస్తున్న ఏర్పాట్ల గురించి, నడపవలసిన బస్సుల వివరాలు, జాతర కొరకు వచ్చే సిబ్బందికి చేయవలసిన ఏర్పాట్లు మరియు జాతరకు వచ్చే ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలు గురించి ఇతర శాఖల నుంచి ఆర్టీసీకి అందవలసిన సహకారం గురించి వివరంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఫారెస్ట్ ఆఫీసర్ లు పూర్తిగా సహకరించి జాతర విజయవంత చేయడానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసినట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు.



## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు

ప్రభాతవార్త ఏటురునాగారం డిసెంబర్ 8:



మండలంలోని శివపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీరాములు, మరియు పులిష రమేష్, మెప్ప సురేష్ ,నూనె రవి తదితరులు సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివ పురం గ్రామ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన (6 )గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలం చెందడంతో మేము గ్రామంలో సర్పంచ్ ఎన్నికల కొరకు తిరిగిన సందర్భంగా గ్రామ ప్రజలు మమ్ములను నిలదీస్తున్న తీరును తట్టుకోలేక మనస్తాపానికి గురై బిఆర్ఎస్ పార్టీలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను మరియు ములుగు జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరసింహారావు బడుగు బలహీన వర్గా పేద ప్రజలకు చేస్తున్న సహాయ సహకారాల చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులను నట్టేట ముంచారని ,6గ్యారెంటీలు అమలు చేయకుండా మోసం చేస్తుందని విమర్శించారు రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని సంక్షేమ పథకాలు మళ్లీ అమల్లోకి వస్తాయని ఈ సందర్భంగా అన్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి మాజీ ,ఎంపీపీ అంతటి విజయ నాగరాజు ,మాజీ వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి ,శివపురం గోగుపల్లికమిటీ అధ్యక్షులు ఏసుగుల మహేష్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ బెల్ట్ షాపుల జోరు

### విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

### పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 7:

మండల కేంద్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటికీ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుపుతుండటంతో బెల్ట్ షాపుల జోరు నడుస్తుంది. లైసెన్సులు దక్కించుకున్న మద్యం షాపుల యజమానులు విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తుండడంతో గల్లి గల్లి లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో ఎన్నికలవేళ గందరగోళ పరిస్థితి నెలకొందని మద్యం మత్తులో ఎప్పుడు ఏం జరుగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు గతంలో కూడా మద్యం షాపు యజమానులు సిండికేట్ గా మారి పల్లెల్లో బెల్ట్ షాపులకు ఎక్కువ రేటుకు మద్యమును సరఫరా చేయటానికి అలవాటు పడినవారు ఇవేమీ తమకు పట్టవులే అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు కూడా అధికార యంత్రాంగం బెల్ట్ షాపుల నియంత్రణపై దృష్టి పెట్టకపోవడం పై మతలాబు ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు. గుడి బడి బస్టాండ్ అనే తేడా లేకుండా జన సమూహ ప్రదేశాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతుండడంతో ఎక్సైజ్ అధికారుల తీరుపై మహిళలు మండిపడుతున్నారు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించవలసిన వేళ మద్యం ను నియంత్రించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంతో పలు అనుమానాలకు తావిస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి బెల్ట్ షాపులను నియంత్రించి యువత బంగారు భవిష్యత్తును కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## ఎన్నికల నియమావళి మార్గదర్శకాలు తప్పక పాటించాలి

### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్

### ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్

### రెండవ విడత పోలింగ్ సన్నద్ధతపై అధికారులకు శిక్షణ

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14 న సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో, పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు (పీఓలు, ఏపీఓలు) సోమవారం జెడ్ పి హెచ్ ఎస్ వెంకటాపూర్ లో ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సందర్శించి, ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు మరియు మార్గదర్శకాలను అధికారులు తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ యొక్క నియమ నిబంధనలు క్షుణ్ణంగా తెలుసుకుని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. మూడు విడతలుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెండవ విడత పోలింగ్ ఈ నెల 14న జరగనుంది. ఈ పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకొని సదుపాయాలను పరిశీలించుకోవాలని, ఓటింగ్ కంపార్ట్ మెంట్, సిటింగ్ ఏర్పాట్లు తదితర వాటిని నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు.బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు “నోటా” సింబల్ ను కూడా తప్పనిసరిగా సరిచూసుకోవాలని అన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన అన్నారు.అనంతరం ఎం పి డి ఓ వెంకటాపూర్ కార్యాలయం లో బ్యాలెట్ పేపర్ లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారు లకు ఆయన పలు సూచనలు చేశారు.ఈ సందర్భంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ రాజు , ఎంపి ఓ , ఆర్.ఓ.లు, ఏ ఆర్ ఓలు, పి.ఓ.లు., ఏపి ఓ లు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన

### మారు మోగిన అయ్యప్ప స్వామి నామ స్మరణ

మంగపేట డిసెంబర్8, ప్రభాతవార్త.

మంగపేట మండలం బోరు నర్సాపురంలో సోమవారం సాయంత్రం అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన కన్నుల పండువగా నిర్వహించారు. బోరునర్సాపూర్ లో అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు తమ దీక్షా కార్యక్రమంలో భాగంగా తమ కుటీరం గురు స్వాములు కున్నం వెంకటరెడ్డి, బండపెల్లి రవీందర్, శివకేశవులు తదితర గురు స్వాముల పర్యవేక్షణలో అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. పూలతో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలతో బోరునర్సాపురం లోని రామాలయం నుండి ప్రారంభమైన అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన కార్యక్రమం గ్రామంలోని పలు వీధుల గుండా కొనసాగింది. మాలాధారులు అయ్యప్ప నామ స్మరణ చేస్తూ, డీజే సిస్టంలో అయ్యప్ప స్వాముల భక్తి పాటలతో, నృత్యాలు చేస్తూ గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి మంగళ హారతులతో, నీరు పోసి స్వాగతించారు. కొంత మంది భక్తులు భక్తి పారవశ్యంతో ఊగిపోయారు. నగర సంకీర్తన సందర్భంగా అయ్యప్ప స్వాముల భజన కీర్తనలతో బోరు నర్సాపురం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఈ కార్యక్రమంలో గురు స్వాములతో పాటు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రభాతవార్త వాజేడు



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వాజేడు ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం పెదగొల్లగూడెం గ్రామానికి చెందిన గొంది సాంబశివరావు(40) చెరుకూరు వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అటు నుండి ఎదురుగా వస్తున్న టాటా ట్రాలీ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న సాంబశివరావు అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని ఏటూరునాగారం తరలించినట్లు ఆయన తెలిపారు. మృతునికి భార్యతోపాటు కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆశీర్వదించండి మీ ఇంటి మనిషినై తోడుంటా

### పోరిక కిరణ్ కుమార్.

గోవిందరావుపేట ప్రభాతవార్త.

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన బిజెపి మద్దతు ప్రకటించిన అభ్యర్థి పోరిక కిరణ్ కుమార్ ఎన్నికల ప్రచారం గోవిందరావుపేట గ్రామంలో జోరుగా కొనసాగించడం జరిగింది.ఓటర్లను కలుస్తూ నాకు ఒక్క అవకాశం ఇవ్వండి ఎల్లవుడు అందుబాటులో ఉంటూ మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి తెలపడం జరిగింది.ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే మనస్తత్వం కలవాడిని,మాటంటే పడని వాడిని కాబట్టే ప్రత్యర్థులు నాపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారు,మాటంటే పడని వ్యక్తిగా,చేస్తా అని చెప్పిన పనిని తప్పకుండా చేసి చూపించే పౌరుషం కలవాడిని.ఏనాడు అవసరాలకోసం పాకులడలేదు,అవకాశం కోసం ఎదురుచూసా.అందుకే రాజకీయాలలోకి వచ్చే సర్పంచిగా మన గ్రామానికి సేవచేయలనే పరితపిస్తున్న.అభివృద్ధి సంక్షేమం నా నినాదం నాపై అసత్యపు ఆరోపణలు,చౌకబారు మాటలు నా ప్రత్యర్థులవి.గ్రామ ప్రజలందరూ ఆశీర్వదిస్తారన్నా నమ్మకంతో ముందడుగు వేసాను. ఓటుతో నాకు మద్దతు తెలపండిమీ ఇంటి బిడ్డనై ఉంటానని ఓటర్లకు తెలిపారు.మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు మీద వేసి నన్ను గెలిపించాలని ప్రార్థన.ఈకార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహ నాయక్,మార్క సతీష్,చందా జ్యోతి,శ్రీనివాసరావు,హన్మంత రావు,రమేష్,వ ఖరళి,సాంబశివరావు,కీర్తి రవి,వెంకటేశ్వరరావు,శివ, కరుణాకర్,కీర్తి రవి, అజయ్,గాంధీ,వెంకటేశ్వర్లు, గట్టయ్య,మరియు సీనియర్ నాయకులు,కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు

పినపాక,ప్రభాత వార్డిసెంబర్ 08.

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు ఉపయోగించుకున్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటును ముఖ్యంగా సర్వీస్ ఓటర్లు (సైన్యం,పోలీసు సిబ్బంది) ఎన్నికల విధుల్లో ఉన్న ఓటర్లు వినియోగించుకుంటున్నారని ఎంపీడీవో,జిల్లా ఎన్నికల సహాయ అధికారి సంకీర్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నట్లుగా అయన తెలిపారు.ఈసీ నియమ నిబంధన ప్రకారం ఈ కార్యక్రమం చేపడుతున్నట్లుగా అయన తెలిపారు

# ఎన్నికల మార్గదర్శకాలు తప్పక పాటించాలి

**జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్**

**రెండవ విడత పోలింగ్ సన్నద్ధతపై అధికారులకు శిక్షణ**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త



రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14 న సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో, పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు (పీఓలు, ఏపీఓలు) సోమవారం జెడ్ పి హెచ్ ఎస్ మల్లంపల్లి, జెడ్ పి హెచ్ ఎస్ ములుగు, జెడ్ పి హెచ్ ఎస్ లలో వేరు వేరుగా ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సందర్శించి, ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులు తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ యొక్క నియమ నిబంధనలు క్షుణ్ణంగా తెలుసుకుని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. మూడు విడతలుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెండవ విడత పోలింగ్ ఈ నెల 14న జరగనుంది. ఈ పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకొని సదుపాయాలను పరిశీలించుకోవాలని, ఓటింగ్ కంపార్ట్ మెంట్, సిటింగ్ ఏర్పాట్లు తదితర వాటిని నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు "నోటా" సింబల్ ను కూడా తప్పనిసరిగా సరిచూసుకోవాలని అన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన అన్నారు. అనంతరం ఎం పి డి ఓ వెంకటాపూర్ కార్యాలయంలో బ్యాలెట్ పేపర్ లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ లు, ఎంపి ఓ లు, ఆర్.ఓ.లు, ఏ ఆర్ ఓలు, పి.ఓ.లు., ఏపి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## జోరు మీద ఉన్న జోగా నాయక్ ప్రచారం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

స్థానిక పంచాయతీ సంస్థల ఎన్నికల్లో గోవిందరావుపేట పంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి లావుడియా జోగనాయక్ ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతోంది. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లావుడియా జోగా నాయక్ కత్తెర గుర్తుకు ఓటేయ్యాలని ఇంటింటికి, గడప, గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లావుడియా జోగా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అని, పంచాయితీరాజ్ మంత్రిగా సీతక్క ఉండడం వలన గ్రామానికి భారీగా నిధులు తెచ్చి, గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రామాన్ని అభివృద్ధి చేసింది లేదని, ఇప్పుడు వారు ప్రతిపక్షంలో ఉండి అభివృద్ధి ఏం చేస్తారు అని అన్నారు. అలాగే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మొదటి విడతగా 80 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది అని, ఇంకా 200 ఇండ్లు మంజూరు చేస్త అని మంత్రి సీతక్క మాట ఇచ్చారని, ఇల్లు నిరుపేదలకు ఇండ్లు పెట్టించడమే లక్ష ్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. అలాగే గతంలో నా భార్య అయిన లక్షి ్మ సర్పంచిగా ఉన్న సమయంలో కూడా మేము అందరితో కలిసి మెలిసి ఉన్నాం అని, అందరితో సర్పంచిగా కాకుండా వాళ్ళ మనిషిలా ఉండేవాడిని, ఇప్పుడు కూడా అలాగే ఉంటా నని, పదవులు వస్తె మారే స్వభావం నాది కాదని, కానీ పదవులు వస్తె మారే వారిని ఎన్నుకుంటే గ్రామ పంచాయతీ గేటు కూడా దాటలేం అని అన్నారు. ఎవరు ఎన్ని అన్న కూడా భరిస్తున్న అని, రాజకీయం అనేది సేవ, సేవ చేయాలంటే చదువు అవసరం లేదు, అలాగే పదవులు చేయా లంటే గ్రామ సమస్యల గురించి అవగాహన ఉంటే చాలు అని అంతేకాని చదువు లేదు, అక్షర జ్ఞానం లేదని, హేళన చేయడం సబబు కాదని, ఎవరైనా రైతు కంటే ఎక్కువ చదువుకున్నావారు లేరని తెలుసుకోవాలి అని అన్నారు. ఇవ్వాళ పదవులు రాకముందే చదువు ఉన్నవారు లేనివారు అని వేరు చేసి మాట్లాడుతున్నారు రేపు చదువు లేని వారిని, రైతులను గ్రామ పంచాయతీ లోపలికి కూడా రానివ్వరేమో ఇప్పటికీ అయిన మీ అందరితో కలుపుగోలుగా ఉంటూ, మీ మనిషిలా మీ మధ్యల బ్రతుకుతున్న నా యొక్క కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరినారు. మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మద్దాలి నాగమణి, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ ప్లాంట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

సారపాక, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ పిఎస్పీడీ భద్రాచలం యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం సందర్శించారు. యూనిట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌లో అమలు చేస్తున్న ఆధునిక భద్రతా ప్రమాణాలు, ఎనర్జీ ఎఫిషియెన్సీ చర్యలు, అలాగే యంత్రాంగ పనితీరును మెరుగుపరచడంతో పాటు బ్రేక్‌డౌన్‌లను తగ్గించేందుకు చేపట్టిన టిపిఎం (టోటల్ ప్రొడక్టివ్ మెయింటెనెన్స్) విధానం గురించి కలెక్టర్‌కు విపులంగా వివరించారు. ప్రాసెస్ కంట్రోల్ వ్యవస్థలు ఉత్పత్తి ప్రతి దశలో ఎలా ఖచ్చితత్వం, నాణ్యత, ఆపరేషనల్ నమ్మకాన్ని నిర్ధారిస్తున్నాయో మేనేజ్‌మెంట్ ప్రెజెంటేషన్ రూపంలో తెలియజేసింది. పేపర్ బోర్డు తయారీ ప్రక్రియలో వినియోగిస్తున్న ఆధునిక యంత్రాంగం, ఆటోమేషన్ టెక్నాలజీ, పర్యావరణ హిత తయారీ విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్శన ద్వారా ఐటీసీ పి ఎస్ పి డి యూనిట్‌లో భద్రత, టిపిఎం ఆధారిత సామర్థ్యవృద్ధి, పర్యావరణానుకూల ఉత్పత్తి విధానాలపై ఉన్న నిబద్ధతను జిల్లా పరిపాలన మరింత సమగ్రంగా అవగాహన చేసుకుంది. ప్లాంట్ కార్యకలాపాలలో నాణ్యత, భద్రత, పారిశ్రామిక ప్రమాణాల అమలుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిసి యూనిట్ హెడ్ శైలేందర్ కుమార్ సింగ్, పేపర్ !! బోర్డ్ హెడ్ రాంబాబు, హ్యూమన్ రిసోర్సెస్ హెడ్ పి. శ్యామ్ కిరణ్, అడ్మిన్ హెడ్ చెంగల్ రావు తదితర సీనియర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు అరికట్టాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 8:

ఈ నెల 11న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు మణుగూరులో అన్ని గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలను అరికట్టా లని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు అలెం కోటి అన్నారు. అయన సోమవారం మణుగూలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఎన్నికల అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కొందరు స్వార్థపరులు తమ రాజకీయ లబ్ధి కోసం స్వతంత్ర అభ్యర్థుల వాల్ పోస్టర్ల ను చింపేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా గ్రామా ల్లో గొడవలు జరుగుతున్నాయని మణుగూరు మండలం లోని అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు అయ్యేవరకు బెల్ట్ షాపులు మూసివేయాలని ఎక్సైజ్, పోలీస్, రెవిన్యూ అధికారులతో పాటు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు అయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశం లో అలెం స్వరూప, కళ్యాణి, కవిత, అరుణ, రేవతి లు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## విజయమే లక్ష్యంగా మాజీ ఎంపీపీల విస్తృత ప్రచారం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

పసర గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ అభ్యర్థి లాకవత్ మమత చందులాల్ విజయమే లక్ష ్యంగా మాజీ ఎంపీపీలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం పసర గ్రామంలో మాజీ ఎంపీపీలు బి ఆర్ ఎస్ సూడి శ్రీనివాసరెడ్డి మరియు బిజెపి మద్దినేని తేజరాజు రామ నరసమ్మ లేడీస్ హ్యాండ్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేయాలంటే పోటీలు పడి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ వైఫల్యమే లక్ష ్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైతు రుణమాఫీ ఫెయిల్ అయిందని, సన్న ధాన్యం బోనస్ గత రబీ నుంచి ఇప్పటివరకు వర్తించలేదని, హామీలన్నీ గంగలో కలిశాయని, కాంగ్రెస్ను నమ్ముకుంటే నట్టేట ముంచుతుందని అన్నారు. పసల గ్రామపంచాయతీకి ప్రభుత్వ పరంగా రావలసిన నిధులను చట్టబద్ధంగా రాబట్టి అభివృద్ధి సాధిస్తామని అన్నారు. మరో రెండేళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తుందని అప్పుడు అభివృద్ధి మామూలుగా ఉండదని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో పసర పంచాయితీ పూర్తిగా ఆబాసపాలైందని సొంత పార్టీ సర్పంచిని బహిష్కరించే పరిస్థితి దాపురించిందని అన్నారు. దీనితో అభివృద్ధి పూర్తిగా కుంటూ పడిపోయిందని అలాంటి పరిస్థితి పసర పంచాయతీలో మళ్ళ రావద్దని అభివృద్ధి కోసం మమతా చందులాల్ ను గెలిపించాలని అన్నారు.

## గత పాలకులపై విసిగిపోయిన పసర ప్రజలు

**కత్తెరపై పెరుగుతున్న ఆదరణ**

**ప్రచారంలో దూసుకుపోతున్న సనప దేవేంద్ర రాజేష్**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండల పరిధిలోని పసర గ్రామపంచాయతీ సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి గొంది దేవేంద్ర రాజేష్ కత్తెర గుర్తు ప్రచారంలో దూసుకుపోతుంది. సోమవారం పసర గ్రామంలో సిపిఎం పార్టీ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేశ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి విస్తృతమైన ఆదరణ లభిస్తుంది. ఏ నోట విన్న కత్తెర గుర్తుకు ఓటేస్తాం. గెలిపిస్తామని ప్రజలు అభిప్రాయాన్ని వెలబుచ్చుతున్నారు. గత కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయారని గ్రామ అభివృద్ధి కుంటపడిందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామం అభివృద్ధి కావాలంటే సౌమ్యుడు నిజాయితీపరుడు అయినా గొంది రాజేష్ దేవేంద్ర లకు ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు విజ్ఞతతో ఆలోచించి సిపిఎం పార్టీ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేష్ ల కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఎంఈఓ ని మర్యాదపూర్వకంగా కలిసిన యుటిఎఫ్ మండల నూతన కమిటీ

బూర్గంపహాడ్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన బూర్గంపహాడ్ మండల టీఎస్ యూటీఎఫ్ మహాసభలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా నూతన కమిటీఅధ్యక్షులుగా ఎన్నికైనబి. బాలు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎం. సత్యనారాయణ నాతో పాటు కార్యవర్గ సభ్యులు మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ యదు సింహరాజుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించటంలో కీలకపాత్ర వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తేజావత్ రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలు పి. ఉమాదేవి, కోశాధికారి డిప రామకృష్ణ. మహిళా కార్యదర్శి ఎంజే విజయశ్రీ, మహిళా కన్వీనర్ బి అనిత, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్, ఆడిటర్ బి. శివరాం, కార్యదర్శులు ఎస్ జనార్ధన్ టీవీఎస్ ప్రసాద్ ఎం శేషాచార్యులు పి సత్యనారాయణ జె స్వర్ణకుమారి లు పాల్గొన్నారు.




## నిజాయితీకి నిలువుటద్దం ఆర్టీసీ ఉద్యోగి

**డిసెంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:నిజాయితీకి నిలువుటద్దం ఆర్టిసి ఉద్యోగాన్ని చెప్పక తప్పదు. వివరాల్లోకి వెళితే తేదీ 06.12.2025 రోజున ఆర్టిసి వరంగల్ 1 డిపోకు చెందిన టీ.ఎస్.03 యు.సి.6939 పల్లె వెలుగు బస్సు లో సిద్దిపేట డ్యూటీ చేస్తున్న ఎం. సవిత స్టాఫ్ నెంబర్ 652595 అనే కండక్టర్ విధులు నిర్వహిస్తున్న సమయంలో సిద్దిపేటలో బస్సు ఎక్కి సముద్రాల తర్వాత రేగొండ స్టేజీలో బస్సు దిగిన ఒక ప్రయాణికురాలు మండల రమ్య అనే ప్రయాణికురాలు తన పుస్తెలతాడు బస్సులో పోగొట్టుకొని మర్చిపోయి వెళ్ళిపోయినది. దానిని గమనించిన కండక్టర్ ఎం. సవిత ఆ బంగారు పుస్తెలతాడును నిజాయితీగా డిపోలో అప్పగించడం జరిగింది. అట్టి పుస్తెలతాడును సోమవారం తేదీ 08.12.2025 రోజున సదరు ప్రయాణికురాలకు ఆ పుస్తెలతాడు తిరిగి డిపో మేనేజర్ పుప్పాల అర్పిత చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందించడం జరిగింది.



దాని విలువ సుమారు 3 లక్షల 50 వేల రూపాయలు ఉంటుంది అని ప్రయాణికురాలు చెప్పి సంతోషం వ్యక్తం చేస్తూ నిజాయితీగా తన పుస్తెలతాడును డిపోలో ఇచ్చి తనకు అందించిన కండక్టర్ కి, ఆర్టీసీ డిపో మేనేజర్ కు, ఆర్టీసీ సిబ్బందికి ఆ ప్రయాణికురాలు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సంతోష్ కుమార్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సూరం నారాయణ రావు, మరియు ఎర్నింగ్స్ డిసి కె. సారంగం పాల్గొన్నారు.

## ములుగు కలెక్టర్, ఎస్పీ, ఫారెస్ట్ ఆఫీసర్లను కలిసిన ఆర్టీసీ వరంగల్ ఆర్.ఎం

**డిసెంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సోమవారం వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను రాబోవు మేడారం జాతర 2026 సందర్భంగా మర్యాదపూర్వకంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఏఎస్, ములుగు ఎస్పి కేకన్ సుధీర్ రామ్నాథ్ ఐపీఎస్ ని, మరియు ములుగు ఫారెస్ట్ రేంజ్ అధికారి కిషన్ జాదవ్ ఐ.ఎఫ్.ఎస్ లను కలిసి మేడారం జాతరకు సంబంధించి ఆర్టీసీ చేస్తున్న ఏర్పాట్ల గురించి, నడపవలసిన బస్సుల వివరాలు, జాతర కొరకు వచ్చే సిబ్బందికి చేయవలసిన ఏర్పాట్లు మరియు జాతరకు వచ్చే ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలు గురించి ఇతర శాఖల నుంచి ఆర్టీసీకి అందవలసిన



సహకారం గురించి వివరంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఫారెస్ట్ ఆఫీసర్ లు పూర్తిగా సహకరించి జాతర విజయవంత చేయడానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసినట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**కాజిపేట్ డిసెంబర్8(ప్రభాతవార్త)**



ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ,వనం మహిళ సహకార సంఘం ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులకి,చలికాలం వాళ్ళంతా చలికి వణుకుతున్నారు.అని వారిని గుర్తించి,వారికి వనం మహిళ సంఘం,సీఈఒ,ఎస్.ఆర్,నిర్మల మాట్లాడుతూ వృద్ధులను ఇంటి నుంచి బయటకు పంపించే రోజులు కాబట్టి మీరు అదిర్య పడవద్దు మీకు అండగా మేము ఉంటాం అని వారికి భరోసా ఇచ్చి వారికి బాధపడొద్దు అని ధైర్యం చెప్పారు చెప్పారు.ఇందులో స్థానిక, కార్పొరేటర్,సోడా.కిరణ్ వనం మేనేజర్, అజయ్ కుమార్, కుమ్మరి.రవి కుమార్,వనం కోఆర్డినేటం ి,ఎస్,రాజేశ్వరి,సుందరి,వృద్ధుల సంక్షేకోఆ ర్డినేటర్,యుగేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై ప్రేమ ఉన్న నాయకుడు కేసీఆర్

**మానవత్వ కోణంలో ఆలోచించే కేసీఆర్ కంటి వెలుగు పథకంకేసీఆర్ పై పగతో కాంగ్రెస్ కంటి వెలుగు పథకాన్ని ఆపిందిసంక్షేమ అభివృద్ధి యుగం కేసీఆర్ పదేండ్ల పాలప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**



**డిసెంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

దీక్షా దివస్ 11 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సోమవారం రోజున కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలకు, పార్టీ శ్రేణులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి అద్దాలను పంపిణీ చేశారు. కాగా హనుమకొండలోని డాక్టర్ అగర్వాల్స్ సహకారంతో కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లడుతూ, కేసీఆర్ దీక్ష ప్రాముఖ్యతను నేటి తరానికి, యువతకు తెలిపేందుకు దీక్షా దివస్ పేరిట 11 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది.కేసీఆర్ గారి 14 ఏండ్ల పోరాటంతోనే 60 ఏండ్ల స్వరాష్ట్ర కల సాకారం అయ్యింది. 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయి. అభివృద్ధి పనులు శరవేగంగా జరిగాయి అని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసింది. కూల్చివేతలు, ఎగవేతలు, మాట తప్పడాలు తప్ప తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదు అని విమర్శించారు. 420 హామీలు, 6 గ్యారంటీల అమలు మరిచి కాంగ్రెస్ డై వర్షన్ పాలిటిక్స్ చేస్తోంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటునకు అడుగుపడిన డిసెంబర్ 9 2009న మొదటి అడుగుపడిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున విజయ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాం అని అన్నారు. మంగళవారం జరిగే విజయ్ దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ హాజరవుతారు అని అన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ ్మ నారాయణ, జోరిక రమేష్, నాయకులు పులి రజినీకాంత్, నరెడ్ల శ్రీధర్, నార్లగిరి రమేష్, నయీమొద్దీన్, సదాంత్, పానుగంటి శ్రీధర్, సల్వాజి రవీందర్ రావు, దువ్వ కనక రాజు, బుద్దె వెంకన్న, కొండపాక రఘు, తక్కళ్లపల్లి వినీల్ రావు, కోంద్ర శంకర్, సంజీవ్, శ్రీధర్ రెడ్డి, బచ్చు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పురుషుల పొదుపు సంఘం,ద్వారా ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత

**కాజిపేట్ డిసెంబర్8(ప్రభాతవార్త)**

సోమవారం రోజున ఆదర్శ పురుషుల పొదుపు సంఘం,టేకులగూడెం సంఘ సభ్యుడు,మహమ్మద్.మస్తాన్ తండ్రి.గుడుమీయ, కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి ఆదర్శ పురుషుల పొదుపు సంఘం,జీవిత బీమా ద్వారా సామూహిక నిధి 1,క్లైమ్ 35000,అభయనిది విపత్సయం 10000.సమితి, సంఘ,పాలకవర్గ,గణకుల ఆద్వర్యంలో వారి భార్యకు డబ్బులు అందించారు. ఈ కార్యక్రమంలో మడికొండ సమితి అధ్యక్షులు ఊకంటి.రవీందర్ రెడ్డి,టేకులగూడెం సంఘ అధ్యక్షులు,మాచర్ల.వెంకటస్వామి,గణకులు,సందెల.దయాకర్,ఉపాధ్యక్షులు, నాగిళ్ళ.రాజు,పాలకవర్గ నభ్యులు,మాతంగి.రమణాకర్,క రుణాకర్,లింగం.సం దీప్,రెడ్డి,సదిరే పు.భిక్షప ి తి,మాచర్ల.క ుమారస్వామి,అలుగోజు.వేణు,చారి,శీలం.సమ్మయ్య,మహమ్మద్.అబిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మేధా కాన్సెప్ట్ హైస్కూల్లో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్




**కాజిపేట్ డిసెంబర్8(ప్రభాతవార్త)**

కాజిపేట్ రహమత్ నగర్ లోని మేధా కాన్సెప్ట్ స్కూల్ నిర్వహించిన బెల్ట్ పరీక్షలో 20 మంది విద్యార్థులు బెల్టులు సాధించారు. వారిని,ప్రిన్సిపల్,డైరెక్టర్,వి.మధుకర్ రెడ్డి అభినందించారు.వారిలో 10మంది విద్యార్థులు నారింజ బెల్ట్లు,10మంది విద్యార్థులు బ్రౌన్ బెల్ట్ సాధించారు.అన్నారు. మాస్టర్.ఐ.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నారింజ బెల్ట్లు,బ్రౌన్ బెల్ట్లు ప్రధానంగా మార్షల్ ఆర్ట్స్ ర్యాంకింగ్ సిస్టమ్లో తదుపరి స్థాయిలను సూచిస్తాయి, నారింజ బెల్ట్ సాధారణంగా పసుపు తర్వాత వస్తుంది.పెరుగుతున్న,నైపుణ్యాన్ని సూచిస్తుంది, అయితే బ్రౌన్ బెల్ట్ బ్లాక్ బెల్ట్కు ముందు ఉన్న ఉన్నత స్థాయిని సూచిస్తుంది, ఇది విద్యార్థికి మరింఅనుభవం,నైపుణ్యం ఉందని సూచిస్తుంది.ఈ బెల్ట్లు కరాటే, జియు జిట్సు వంటి వాటిలో ఉంటాయి. అన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని

**డిసెంబర్ 8 ప్రభాతవార్త హన్మకొండ టౌన్**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో పలు జిల్లాల జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకవర్గ సభ్యుల సమక్షంలో రాష్ట్ర సమావేశం జరిగిం ది. ఈ సమావేశానికి రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ మరియు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా చైర్మన్లు, పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు. సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రక్తదానం సహా మానవతా సేవల్లో రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న విశేష సేవలను కొనియాడారు. అనారోగ్య అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఇచ్చే సహాయం అమూల్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా, రాష్ట్ర పాలకవర్గానికి చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారులు నియామకాలపై ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా చైర్మన్లు, పాలకమండలి సభ్యులను త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసేలా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో రెడ్ క్రాస్ సేవలు మరింత బలోపేతం కావాలనిఆకాంక్షి ంచారు. సమావేశం ముగింపులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా సత్కరించి, నిర్వాహకులు తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, తోట రాజశేఖర్, కె. ప్రసాద్ రావు, జనార్దన్ రావు, మహేందర్ రెడ్డి, జిల్లా చైర్మన్లు గోలి అమరేందర్ రెడ్డి, ఎం. రాజేశ్వర్ రావు, మామిడి భీమ్ రెడ్డి, సాయి చౌదరి, భాస్కర్ రెడ్డి, వనజ రెడ్డి, వరప్రసాద్, కేశవ రెడ్డి, గంగేశ్వర్, సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, రాజన్న, కోటేశ్వరి, రాధాకృష్ణ, విజయ్ , సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టీబీ అలర్ట్ ఇండియా సేవలు అభినందనీయం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి సాంబశివరావు**

వరంగల్ సిటీ డిసెంబర్ 8 ప్రభాతవార్త



టిబి యూనిట్, డి.ఎ.పి.సి.ఓ యూనిట్ సేవలు అభినంద నీయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి సాంబశివరావు అన్నారు. సోమవారం ఎంజీఎం అకాడమిక్ హాల్ వరంగల్ నందు .ఎ.పి.సి.ఓ యూనిట్, టీబి యూనిట్ వరంగల్ సిబ్బందితో సమన్వయ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ, టీబీ అలర్ట్ ఇండియా, .ఎ.పి.సి.ఓ యూనిట్ సేవలు ఒకదానికి ఒకటి సంబంధము ఉన్నదని అన్నారు. ఒక వ్యాధికి గురి అయిన వారు మరో వ్యాధికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయిని అందుకే జిల్లా డివిజన్, మండల స్థాయిల్లో క్షయ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించడం పై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా ఆస్పత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం తో క్షయ ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చుదాం అన్నారు. డా.సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఎయిడ్స్ క్షయ వ్యాధులకు ముందుగా తగిన పరీక్షలు చేయించుకొని డాక్టర్ల ఆదేశాల ప్రకారము క్రమము తప్పకుండా చికిత్సలు తీసుకున్నట్లయితే వ్యాధులు ఎక్కువ శాతం తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి, దీని యొక్క లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, నిరంతర జ్వరము బరువు తగ్గిపోవడం రాత్రి చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం అలసట ఆడుకోవడానికి శక్తి లేకపోవడం కనిపిస్తాయని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి అపరిచితుల వ్యక్తులతో లైంగిక సంబంధాలు కల్పితమైన సూదులు రక్తమార్పిడి వలన వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. డా.హిమబిందు మాట్లాడుతూ డి.ఎ.పి.సి.ఓ యూనిట్ టీవీ యూనిట్లు సమన్వయముతో పనిచేసే అన్ని జిల్లాలలో వ్యాధిగ్రస్తులు విస్తరించకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.మోహన్ సింగ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, క్షయ .ఎ.పి.సి.ఓ యూనిట్ నియంత్రణ సిబ్బంది, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ సిటి డిసెంబర్8 ప్రభాతవార్త



వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం)లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సోమవారం అధికారులు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిఈవీఎం లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో వరంగల్ మండల తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి నుండి హరిశంకర్, వైఎస్సార్ సిపి నుండి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల కోడ్ పాటించాలి

**ఏ సి పి వెంకటేష్.**



గీసుగొండ ప్రభాతవార్త.

రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఆచార నియమావళిని తప్పనిసరిగా పాటించాలని గీసుకొండ ఖీసీఐఖి డి. విశ్వేశ్వర్ తెలిపారు. సర్పంచి, వార్డు నెంబర్ల ఎన్నికలు శాంతియుతంగా, నిస్పాక్షి కంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. ఎన్నికల సమయంలో రెచ్చగొట్టే ప్రసంగాలు కానీ, కులమత ఆధారిత ప్రచారము, ఓటర్లకు డబ్బు లేదా మద్యం ద్వారా ప్రభావితం చేయడం, నిరాధారమైన ఆరోపణలు చేయడం, ప్రత్యర్థి అభ్యర్థుల ప్రచారాన్ని అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రచార ఊరేగింపులు, సభలు నిర్వహించే ముందు పోలీసుల అనుమతి తీసుకోవాలని, నిబంధనలకు లోబడి ప్రచారం చేసుకోవాలని అన్నారు. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘించినచో కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. శాంతి భద్రతల కోసం అభ్యర్థులు, ప్రజలు, కార్యకర్తలు పోలీసులకు సహకరించాలి. ఎవరైనా అనుమానాస్పద కదలికలు గమనించినచో వెంటనే మాకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గీసుకొండ మండలంలోని వంచనగిరి, శాయంపేట, ఊకల్ హవేలీ, మరియపురం, కొనయమాకుల, గీసుకొండ, రాంపూర్ ,మనుగొండ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మామునూరు "ఏసిపి" వెంకటేష్, సిఐ . విశ్వేశ్వర్, ఎస్సై. కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది, సంబంధిత గ్రామాల "జిపిఓ "లతో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లు, భద్రతా చర్యలను సమీక్షి స్తూ పోలింగ్ రోజున ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏ సి పి (మామునూర్ )సూచించారు.

## గీసుగొండ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన "ఆర్డిఓ సుమ"

**వరంగల్. పోస్టల్ బ్యాలెట్ సెంటర్ ఏర్పాట్లు, సిబ్బంది నిర్వహణ పనులను పరిశీలించిన "ఆర్డిఓ".**

గీసుగొండ ప్రభాతవార్త



ఈరోజు వరంగల్ జిల్లా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ , గీసుగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ సెంటర్ ఏర్పాట్లు, సిబ్బంది నియామకాలు మరియు నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో గారు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి, రేపు గీసుగొండ జెడ్పిహెచ్ఎస్ లో నిర్వహించనున్న పోలింగ్ అధికారులకు అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం సంబంధించి స్పష్టమైన సూచనలు జారీ చేశారు. అలాగే శిక్షణలో తప్పనిసరిగా హాజరు కావాలని, ఎన్నికల నియమాలు, నిర్వహణ, పోలింగ్ విధానం, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యవస్థలో పారదర్శకత, నిబంధనలకు కట్టుబడి ఉండటం ఎన్నికల బాధ్యతలో కీలకమని ఆమె పేర్కొన్నారు. తద్వారా రాబోయే ఎన్నికల పోలింగ్ నిర్వహణను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా పూర్తి చేయాలని, ఎన్నికల నియమావళి ప్రకారం అధికారులు తమ విధులను నిర్వర్తించాలన్నారు.

## అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ క్రైం డిసెంబర్8 ప్రభాతవార్త

అవినీతి రహిత సమాజం ఏర్పాటు చేయడం మన అందరి లక్ష్యమని వరంగల్ సీపీ తెలిపారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ జండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కళాశాల నుండి అశోక సెంటర్ వరకు నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో విద్యార్థులతో పాటు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని. భవిష్యత్తులో అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంటీ కరప్షన్ బ్యూరో డిఎస్పీ సాంబయ్య, ఇన్స్పెక్టర్ రాజు ఇతర ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.




## టేబుల్ టెన్నిస్ మహిళల జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8 ప్రభాతవార్త :

ఈనెల 9 నుంచి 11మధ్య, విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో జరుగు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ (మహిళల) టోర్నమెంట్‌కు విశ్వవిద్యాలయ టీం ను ఎంపిక చేసినట్టు, విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, వీరిలో ఎం.శ్వేతా, పి.వర్షిత, ఎం.వర్షిత, పి.శ్రావణి, ఎం.నందిని ఉన్నారన్నారు. వీరికి కోచ్ కం మేనేజర్‌గా టి.కళ్యాణి వ్యవహరిస్తారని ఆచార్య వెంకయ్య తెలిపారు.



## .జీపీ ఎన్నికల దృష్ట్యా మద్యం దుకాణాల మూసివేత

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజాశాంతి భద్రతలు కాపాడటానికి మద్యం దుకాణాలపై తాత్కాలికంగా మూసివేత ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ టీఎస్ ఎక్సైజ్ చట్టం-1968 నిబంధనల ప్రకారం, ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ సమయాలలో గ్రామ పంచాయతీల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా జిల్లా వ్యాప్తంగా సంబంధిత మండలాల్లోని ఎ4, 2బీ బార్లు, రెస్టారెంట్లు, కల్లు షాపులను క్రింది విధంగా మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయన్నారు.

- దుకాణాల మూసివేత వివరాలు..:
- ఫేజ్ -1

మండలాలు..: చిల్పూర్, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, జఫర్‌గడ్, లింగాలఘణపురంలలో మద్యందుకాణాలు ఈనెల 9వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి పోలింగ్ అండ్ కౌంటింగ్ ముగిసే (ఈనెల 11వ తేదీ)వరకు.

- ఫేజ్ -2

మండలాలు..: జనగామ, నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాల్లో ఈనెల 12వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి ఈనెల 14వ తేదీన పోలింగ్ అండ్ కౌంటింగ్ ముగిసేవరకు.

- ఫేజ్ -3

మండలాలు..: దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో ఈనెల 15వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి ఈనెల 17వ తేదీన పోలింగ్ అండ్ కౌంటింగ్ ముగిసేవరకు మద్యం షాపులు మూసివేయాలని ఆదేశించారు.

ప్రజాశాంతి భద్రతకోసం ప్రతీఒక్కరూ ఈ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసులు, ఆదాయ, ఎక్సైజ్ శాఖలు కఠినంగా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. చట్ట ఉల్లంఘన జరిగితే తగినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సూక్ష్మప్రణాళికలు పకడ్బందీగా అమలుచేయాలి

### -అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్


*జనగామ టౌన్, డిసెంబరు 8 (ప్రభాతవార్త) :*

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తున్న రిటర్నింగ్ అధికారి-2 (స్టేజ్-II) అధికారుల విధులపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ పి.పింకేశ్‌కుమార్ తెలిపారు. సోమవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ముందుగానే సూక్ష్మప్రణాళికలు సిద్ధం చేసుకుని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా సందేహాలు లేదా సమస్యలు తలెత్తిన వెంటనే జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు.అదేవిధంగా, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాల్సి నవసరం ఉందన్నారు. ఫేజ్-1లోని చిల్పూర్, ఘన్‌పూర్‌స్టేషన్, జాఫర్‌గఢ్, లింగాలఘన్‌పూర్, రఘునాథపల్లి మండలాలకు చెందిన ఎన్నికల విధుల అధికారులు సంబంధిత మండలకేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలకు హాజరై ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

- ఫెసిలిటేషన్ కేంద్రాల వివరాలు..:

స్టేషన్‌ఘన్‌పూర్- రైతువేదిక, చిల్పూర్ -ఎంపీడీవో కార్యాలయం, జఫర్‌గడ్-టీఎస్ మోడల్‌స్కూల్ (రేగడితండా సమీపంలో), లింగాలఘణపురం- ఎంపీడీవో కార్యాలయం, రఘునాథపల్లి - ఎమ్మార్వో కార్యాలయం.

ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు తమ ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్, ఓటర్ ఐడీకార్డు, ఫారం-14తో సంబంధిత కేంద్రాలకు హాజరుకావాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన వెంటనే అదేకేంద్రంలో ఓటుహక్కును వినియోగించి సక్రమంగా సంతకంచేసిన డిక్లరేషన్‌తోపాటు బ్యాలెట్‌ను అదేరోజు అక్కడే సమర్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మాధురి షా, డీఎల్‌పీవో వెంకటరెడ్డి పాల్గొన్నారు. అలాగే కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్లుగా మెరుగు రామరాజు, సురేందర్‌రెడ్డి, నరసింహామూర్తి పాల్గొని అధికారులకు శిక్షణ అందించారు.



## చెక్‌పోస్టువద్ద వాహనాలు తనిఖీచేసిన పోలీసులు

### -తనిఖీల్లో డీసీపీ, ఏఎస్‌పీ

*జనగామ టౌన్, డిసెంబరు 8 (ప్రభాతవార్త) :*

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిలో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టువద్ద సోమవారం పోలీసులు వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏఎస్‌పీ పండరిచేతన్ నితిన్, సీఐ సత్యనారాయణరెడ్డి జనగామ చెక్‌పోస్టువద్ద నకాబందీ, వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా భద్రతగా సాగేందుకు ఈ తనిఖీలు చేపట్టారు. అక్రమ నగదు, మద్యం, ఆయుధాలు, ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే ఇతర నిషేధిత వస్తువుల రవాణాను అడ్డుకోవడం కోసం వాహనాలు పూర్తిగా తనిఖీలు చేపట్టినట్లు డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. అలాగే ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటింపు గురించి, ఎన్నికల సమయంలో పోలీసు తనిఖీలకు సహకరించే ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### - డీసీపీ రాజమహేంద్రనాయక్

*నర్మెట, డిసెంబరు 8 (ప్రభాతవార్త) :*

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని సర్పంచ్ వార్డు సభ్యులుగా బరిలో నిలిచిన వారికి స్థానిక వినాయక గార్డెన్లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రవర్తన నియమావళి అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రచారంలో ఓటింగ్ సమయంలో లెక్కింపు సమయంలో చేసే ఖర్చుల విషయంలో పాటించవలసిన ఎంసిసి కోడ్‌ను ఆయన వివరించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులతో సహకరించాలని ఆయన వారికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ జయశ్రీ, అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అథారిటీ ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, తహసీల్దార్ మోసిన్ ముస్తాబా, సిఐ ముస్కు అబ్బయ్య, ఎస్సై నైనాల నగేష్, ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, ఎంపిఓ వెంకట మల్లికార్జున్, ఆడిటర్ విజయ్, జోనల్ అధికారి సుకన్య, డిటి కురికాల వేణు, మాస్టర్ ట్రైనర్స్ పోటీలో ఉన్న అభ్యర్థులు వారి ఏజెంట్లు పాల్గొన్నారు.



జనగామ వార్త

## పాఠశాలలో మాక్‌పోలింగ్

*తరిగొప్పుల, డిసెంబరు 8 (ప్రభాతవార్త) :*

తరిగొప్పుల మండలకేంద్రంలోని పిఎమ్ ప్రభుత్వ పాఠశాలలో



ప్రధానోపాధ్యాయుడు కరివేద మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నమూనా పోలింగ్ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలను ఏవిధంగా నిర్వహిస్తారో విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చూపించి, ఓటు విలువపై అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ, యూసుఫ్ పాషా, పద్మ, అమర్నాథ్, శ్రీనివాస్, నాగరాణి, అనిత, కవితశ్రీ, సుమలత, రవి, కుమారస్వామి, సంధ్య, ఖాజా, నరేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్లుతున్న కొన్నెసర్పంచ్ అభ్యర్థి కోడూరుస్వర్ణలత శివకుమార్

*బచ్చన్నపేట, డిసెంబరు 8 (ప్రభాతవార్త) :*



మండల కొన్నెగ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ పంచాయతీ రాజ్ ఎన్నికలు 2025 రెండో విడత ఈనెల 14న జరిగే ఎన్నికల్లో భాగంగా ఆదివారం అభ్యర్థులకు వారి ఎన్నికల గుర్తులు వెలువడగా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామ సర్పంచ్ అభ్యర్థి కోడూరు స్వర్ణలత శివకుమార్‌గౌడ్ లకు ఉంగరం గుర్తు కేటాయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తమ అభ్యర్థన వ్యక్తం చేశారు. ప్రజాసేవ కోసం నిత్యం మీలో కలిసి ఉన్నామని, ప్రతికుటుంబ ఆపదలో మీకు అండగా కొనసాగామని, గ్రామ ప్రజల సమస్యను నా సమస్య భావించి మీకు చేదోడుగా ఉన్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సహాయం చేయడం కోసమైనా ముందంజలో ఉన్నామని, గత కొంతకాలంగా గ్రామంలో ఎవరికీ ఎలాంటి సహాయం కావాలన్నా ముందుండి చేశామని పేర్కొన్నారు. ముఖ్యంగా, పేదింటి పెళ్లిళ్లలో పెద్దన్నలా అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు బాసటగా, దురదృష్టవశాత్తు మృతి చెందిన కుటుంబాలకు అండగా, వయోవృద్ధులకు చేతికర్రలు, ప్రతీఇంట సుజల వాటర్ క్యాన్ల రూపంలో ఎల్లవేళలా సేవలో మీకోసం పనిచేశామన్నారు. ఎలాంటి పక్షపాతానికి లోనవ్వకుండా, గ్రామానికి సర్పంచిగా గెలిపించి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే గ్రామ రూపురేఖలు మార్చే అవకాశం ఇవ్వాలని, ఉంగరం గుర్తుకి ఓటు వేసి గెలిపించగలరని కోరారు.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి

నర్సంపేట,డిసెంబర్ 8,ప్రభాతవార్త



ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఆర్డీవో ఉమారాణి అన్నారు.సోమవారం పట్టణం లోని ఆర్టీవో కార్యాలయంలో,ఎంపీడీవో కార్యాలయంలో వరంగల్ జిల్లా వినియగదారుల సమాచార కేంద్రం,స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కరపత్రాలును ఆర్.డి.ఓ.ఉమారాణి, ఎం.పి.డి.ఓ శ్రీనివాసరావు లు ఆవిష్కహరించినారు.ఈ సందర్భంగా ఆర్డిఓ ఉమారాణి మాట్లాడుచు జరుగబోయే గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఓటర్లు అందరూ ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా,స్వచ్ఛంధంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని నిజాయితీ గల గ్రామాల అభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకొని ప్రజాస్వామ్యం ను కాపాడాలని పిలుపు నిచ్చారు.వంద శాతం ఓటింగ్ నమోదు కొరకు ప్రతీ ఓటరు కృషి చేయాలని కోరారు.ఎంపి.డి.ఓ శ్రీనివాసరావు మాట్లాడుచు గ్రామాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉదయం ఆరు గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకే నిర్వహించడం జరుగుతుందని ఈ విషయాన్నీ ఓటర్లు అందరూ దృష్టిలో పెట్టుకొని ఉదయం నుండే ఓటింగ్ లో పాల్గొని తమ ఓటు హక్కును వినియిగించుకోవాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమం లో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు, జిల్లా ఫుడ్ అడ్వైసరీ కమిటీ మెంబెర్ బెజ్జంకి ప్రభాకర్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్స్ నాగెల్లి సారంగం గౌడ్, మైస వసంత, ఎస్సి,ఎస్టీ వినియోగదారుల కన్వీనర్ బోయిని వెంకటస్వామి, వెంకట్రాంనర్సయ్య మరియు ఆర్.డి.ఓ కార్యాలయ, ఎం.పి.డి.ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

**-పసిపాపకు మురిపాలు త్రాగించాలి**

**-చిన్న పిల్లలకు టీకాలు వేయించాలి**

**-ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం**

దుగ్గొండి,డిసెంబర్ 8,ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకుంటే జన్మించే పసిపాప ఆరోగ్యం వంతంగా జన్మస్తారని ప్రాథమిక వైద్య అధికారి కిరణ్‌రాజ్ అన్నారు.మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు బిపి,షుగర్,రక్తపూత పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే నాణ్యమైన వైద్యం,రావాణా సౌకర్యం,మందులు పారితోషకం,వైద్యం అందిస్తుందన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామాల్లో సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు.సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు.మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పలు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సబిత జ్యోతి,సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఏఎన్ఎంలు బుజ్జమ్మ, ప్రభావతి, విజయలక్ష్మి, రజిత, సునీత, హెల్త్ అసిస్టెంట్ సాయికృష్ణ, ఆశా కార్యకర్తలు సరళ, శ్రీమాత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పల్లివేట మహోత్సవం

నర్సంపేట,డిసెంబర్ 8,ప్రభాతవార్త

పట్టణంలోనే శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో క్షేత్ర బలి,ఉత్సవ బలి, పల్లివేట కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. సర్వసైన్యాధ్యక్షులుగా అచ్చ దయాకర్ నిర్వహించారు. జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,ములుగు జిల్లా నాయకులు కృష్ణా వేణి,మండలాల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ ,ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు,యువ మోర్చ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు అయ్యప్ప స్వామి భక్తులు,ె ఎద్దలు,అన్న తమ్ములు,అక్క చెల్లెళ్ళు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

చెన్నారావుపేట,డిసెంబర్ 8,ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట చెరువు కొమ్ము తండా గ్రామాల నుండి పలువురు కార్యకర్తలు నాయకులు,కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.పాపయ్యపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాషా,మాజీ జెడ్పి ఫ్లోర్ పెద్ది స్వప్న సమక్షంలో అలాగే చెరువు కొమ్ము తండా గ్రామంలో స్వామి,శ్రీను, గణేష్ మరికొంతమంది ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

**-బాధిత కుటుంబాలకు పరామర్శ.. :** కాగా పాపయ్య పేటలో టిఆర్ఎస్ కార్యకర్త అబ్బదాసి భాస్కర్ తల్లి లక్ష్మి మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ జడ్పీ ఫోర్ లీడర్ స్వప్న పరామర్శించారు.అలాగే పుల్లయ్యబోడు తండాలో మృతుడు భూక్య బిక్కు కుటుంబాన్ని సైతం పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న,మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్, సర్పంచ్ అభ్యర్థి బుర్ర సుదర్శన్, కేశవరెడ్డి, ఆంగోత్ వీరసింగ్, బోడ సమ్ము నాయక్.భూక్య వీరసింగ్. బాలుసింగ్. అజ్మీర పంతు. అమృతండ సర్పంచ్ అభ్యర్థిలు బోడ బద్రు,బోడ సంపత్, గుర్రం రవి, బానోత్ దేవ్ సింగ్,బండి రమేష్, మేడి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నర్సంపేట,డిసెంబర్ 8,ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని అసెంబ్లీ ఈనాడు స్టాఫ్ రిపోర్టర్ ఆకారపు మల్లేశం మాతృమూర్తి ఆకారపు లక్ష్మినరసమ్మ మరణించగా సోమవారం పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని కీ.శే.ఆకారపు లక్ష్మినరసమ్మ చిత్రపటానికి పూలువేసి కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపి నుండి రమేష్ సస్పెండ్

నల్లబెల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా పార్టీకి దూరంగా ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వల్ల రమేష్ని మండల అధ్యక్షులు తడక వినయ్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్టు తెలిపారు.నాగరాజుపల్లి బీజేపీ పార్టీ అభ్యర్థిగా తప్పుడు ప్రచారం చేసుకుంటున్న వల్లే రమేష్ కు పార్టీకి సంబంధం లేదని తెలిపారు.మండల పార్టీ నిర్ణయించిన నాగరాజుపల్లి గ్రామ బీజేపీ పార్టీ అభ్యర్థి వల్లే మల్లమ్మ పర్వతాలుని తెలిపారు.కావున ప్రజలు కార్యకర్తలు గమనించవలసిందిగా కోరుతున్నామన్నారు.




## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మెపా

నర్సంపేట,డిసెంబర్ 8,ప్రభాతవార్త



మండలంలోని రాజేశ్వర్ రావుపల్లె గ్రామ మాజీ సర్పంచ్ బొజ్జ యువరాజ్ ముదిరాజ్(41) అనారోగ్యం రీత్యా అకాలంగా మృతిచెందగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ లు హాజరై బొజ్జ యువరాజ్ ముదిరాజ్ మృత దేహానికి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ... యువరాజ్ యువ నాయకుడిగా ఎదిగే క్రమంలో ఇలా జరగడం బాధాకరం అని,యువరాజ్ కుటుంబానికి మెపా అండగా ఉంటుందని, యువరాజ్ సేవలను కొనియాడి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, డివిజన్ గౌరవ అధ్యక్షుడు పిట్టల కుమార్, పట్టణ నాయకులు నూనె రంజిత్,బొజ్జ గణేష్ ముదిరాజ్,బొజ్జ రాకేష్ ముదిరాజ్ గ్రామ పెద్ద పిట్టల తిరుపతి ముదిరాజ్,బొజ్జ కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం ఉత్తీర్ణతపై దృష్టి పెట్టాలి

చెన్నారావుపేట,డిసెంబర్ 8,ప్రభాతవార్త



పదో తరగతి వార్షిక పరీక్షల్లో 100 ఉత్తీర్ణత సాధించడపై దృష్టి పెట్టాలని జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్ అన్నారు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా గురుకులంలోనే తరగతి గదులను, డైనింగ్ హాల్, డార్మెటరీ రూములను,స్టోర్ రూమ్స్,వాష్ రూమ్స్, గ్రౌండ్ వంటి వాటిని పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ పరీక్షలకు పక్కా ప్రణాళికతో సిద్ధం కావాలన్నారు.అదేవిధంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు 100శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు మెరుగైన విద్యను అందించాలని పరీక్షల సమయంలో ఉపాధ్యాయులందరూ అందుబాటులో ఉండి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటును అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బైరి సరళ, స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## రెండో విడత సాధారణ ఎన్నికల ఖర్చుపై అవగాహన

దుగ్గొండి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఖర్చుపై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి మాట్లాడుతూ ఈనెల 14 గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతాయి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులకు వార్డు నెంబర్లకు ఖర్చులపై అవగాహన కల్పించారు. ఎంత ఖర్చు చేయాలో వివరించారు. సర్పంచ్ ఎంత ఖర్చు చేయాలి? వార్డు సభ్యులు ఎంత ఖర్చు చేయాలో చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ వెంకటేశ్వర్లు, పోటీ చేసే అభ్యర్థులు ఎర్ర యాదయ్య, కూర తోట సురేష్, జయరాం నాయక్, ముత్యాల కుమారస్వామిలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, డిసెంబర్08, ప్రభాతవార్త




కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బస్వరాజుపల్లి, పరశురామ్ పల్లి, ధర్మారావుపేట, వెంకటేశ్వర్లపల్లి, జంగుపల్లి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం పాత నాయకులు, కొత్త నాయకులు అని తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# మిల్లెట్ ఉత్పత్తులను మరింత మందికి చేరేలా చర్యలు చేపట్టాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో




ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెల్పూర్ మిల్లెట్ ఆహార పదార్థాల స్టాలును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాల్ నిర్వహకులు ఉమాదేవి, లావణ్యలను ఆహార పదార్థాలు విక్రయాలు ప్రస్తుత స్థితి, వినియోగదారుల స్పందన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లెట్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో, ఉత్పత్తి నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, వ్యాపార అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. స్వచ్ఛమైన ఆహారం ఆరోగ్యకర జీవనం లక్ష యంగా మిల్లెట్ ఉత్పత్తులను మరింత మందికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# కేటీకే 1వ గని లో వార్షిక భద్రత పక్షోత్సవాలు

భూపాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 1 గని లో 56 వ వార్షిక భద్రత పక్షోత్సవాలు అంగరంగ వైభవంగా ఉత్సాహంగా ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, భద్రత కమిటీ కన్వీనర్ వి .శ్రీనాథ్ ముఖ్య భద్రత కమిటీ అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గని మేనేజర్ తిరుపతి అతిథులను సాదరంగా ఆహ్వానించి దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఉద్యోగులు కోలాటం, మంగళ వాయిద్యాల మధ్య అతిథులను ఆహ్వానించారు. తదుపరి సేఫ్టీ ఫ్లాగ్ ను భద్రత కమిటీ కన్వీనర్ వి. శ్రీనాథ్ గారు ఆవిష్కరించారు. అలాగే అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ..... ప్రతి ఒక్క వ్యక్తి కి భద్రత అనేది ఇంటి నుండే మొదలు కావాలని తెలియజేశారు. సింగరేణి సంస్థలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రతి ఉద్యోగి సురక్షి తంగా ఇంటికి చేరడం మేనేజ్‌మెంట్ యొక్క ప్రధాన ఆకాంక్ష అని పేర్కొన్నారు. "ఉద్యోగుల నిరక్ష ్యం వల్ల చిన్న తప్పిదమూ పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించి, ఎస్ ఓ పీ ల ప్రకారం పని చేయాలన్నారు, భద్రతపై మరింత బలోపేత చర్యలు తీసుకోవడం, ఆధునిక పరికరాల వినియోగం, నిరంతర శిక్షణా కార్యక్రమాల ద్వారా మైనింగ్ కార్యకలాపాలను మరింత సురక్షి తదిశగా తీసుకెళ్లడంలో సింగరేణి ముందంజలో ఉందని చెప్పారు. ప్రతి షిఫ్ట్‌లో భద్రతా చర్చలు, మాక్ డ్రిల్స్, ఫస్ట్ ఎయిడ్ శిక్షణ, భద్రతా పరికరాల తనిఖీ, ప్రమాదాల విశ్లేషణ వంటి కార్యక్రమాలు సిబ్బంది పాల్గొనేవిధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రమాదాలను గుర్తించే సామర్థ్యాన్ని పెంచే హాజర్డ్ హంట్ కార్యక్రమాలు కూడా కార్మికుల్లో మంచి స్పందన పొందుతున్నాయని చెప్పారు. సేఫ్టీ కన్వీనర్ వి. శ్రీనాథ్ మాట్లాడుతూ... , భద్రత అనేది సంస్థ అమలు చేసే నియమం మాత్రమే కాక, ప్రతి కార్మికుడి వ్యక్తిగత బాధ్యత అని అన్నారు. సింగరేణి కార్మికులు పాటిస్తున్న క్రమశిక్షణ, సమష్టిగా పనిచేసే ధోరణి ప్రశంసనీయమని పేర్కొంటూ, "సురక్షి తమైన పని వాతావరణం ప్రతి ఉద్యోగి హక్కు. ఈ హక్కును కాపాడటం కోసం భద్రతా కార్యక్రమాల్లో అందరూ చురుకుగా పాల్గొనాలి" అని వివరించారు .భద్రత పక్షోత్సవాలు ఉద్యోగుల్లో అవగాహన పెంపుతో పాటు, సమగ్ర భద్రతా సంస్కృతిని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కూడా సూచించారు. భద్రతా ప్రమాణాలను భద్రతపై ప్రతిఒక్కరూ మరింత అప్రమత్తతతో పనిచేయాలని, ప్రమాదరహిత సింగరేణి నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్. లక్ష్మణ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ , డైరెక్టర్ పీ పీ కార్యాలయం, వి. రాధాకృష్ణ, అధికారులు అఫ్సర్ పాషా, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎం. కిరణ్ కుమార్, జూనియర్ సర్వే ఆఫీసర్ ఆర్‌కే-5, ఎస్ఆర్‌పీ ఏరియా కె. అమరనాథ్, అదనపు మేనేజర్, స్ట్రాటా కంట్రోల్ సెల్, శ్రీ. శ్రీనివాసరావు, అడిషనల్ మేనేజర్ (పర్యావరణం), మణుగూరు ఏరియా, డాక్టర్ రాహుల్, వైద్య అధికారి (మెడికల్ సూపరింటెండెంట్), ఏరియా ఆసుపత్రి, భూపాలపల్లిటి. రాజన్న, వర్క్ మైన్స్ ఇన్స్పెక్టర్ కెటీకే-6, భూపాలపల్లి ఏరియా, ఏ. రాజు, వర్క్స్ మైన్స్ ఇన్స్పెక్టర్ (ఎలక్ట్రికల్), కెటీకే-1 ఇన్‌క్లైన్‌ఏ. కిరణ్ కుమార్, వర్క్స్ మైన్స్ ఇన్స్పెక్టర్ (మెకానికల్) కెటీకే భూపాలపల్లి, ఎం. రమేష్, బ్రాంచ్ కార్యదర్శి, ఏఐటీయూసీ, హుస్సేన్, బ్రాంచ్ నాయకులు ఐ ఎన్ టి యు సి, కృష్ణ ప్రసాద్, ఎర్రన్న, ఎం. రవీందర్, ఏజెంట్, కెటీకే-1 గ్రూప్, శ్రీ ఎం. తిరుపతి, డిప్యూటీ జనరల్ మేనేజర్, కెటీకే-1 ఇన్‌క్లైన్, ఎ సదయ్య ఎఐటియుసి పిట్ కార్యదర్శి, ఎ. సమ్మయ్య, ఐఎన్‌టియుసి పిట్ కార్యదర్శి, రక్షణ అధికారి ఎం విష్ణు వర్ధన్ వెల్పుల కిషోర్



జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

భూపాలపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా కే.టి.కె ఓసి 02 లో నవంబర్ నెలలో 20 మస్టర్లకు తక్కువ నమోదు చేసిన ఉద్యోగులకు గని మేనేజర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ బోయిన రమాకాంత్ మాట్లాడుతూ ఉద్యోగుల గైర్హాజరు సంస్థ ఉత్పత్తి ఉత్పదకత పై తీవ్ర ప్రభావం చూపుతుందని తద్వారా వార్షిక లక్ష్యాలను చేరుకోవడం కష్టసాధ్యంగా మారుతుందని తెలిపారు. ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరై సంస్థ అభివృద్ధికి తోడ్పడుతూ సంస్థ అందించే సంక్షేమ ఫలాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్.సాధన్, ఐఎన్టియుసి పిట్ సెక్రెటరీ క్రిష్ణ, సీనియర్ అసిస్టెంట్ శివ పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ

## కలెక్టరేట్లో ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కృతం కానుంది. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహంను కలెక్టర్ రాహుల్ శర్మ నేడు ఆవిష్కరించనున్నారు. విగ్రహ ఏర్పాటుకు కలెక్టరేట్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనకుండానే తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ జరుగనుంది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.

# చిన్న తుండ్ల సర్పంచ్‌గా గడ్డం క్రాంతి ఏకగ్రీవం

## నామినేషన్ ల ఉపసంహరణతో సుగమమైన మార్గం

## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో గెలుపు

మల్హర్ రావు, డిసెంబర్ 8, ప్రభాతవార్త






మండలంలోని చిన్న తుండ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ గా గడ్డం క్రాంతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నామినేషన్ ఉపసంహరణ ఉండగా అందులో ప్రత్యర్థులుగా పోటీలో ఉన్న వ్యక్తులు నామినేషన్ విత్ డ్రా చేసుకోవడంతో గడ్డం క్రాంతి ఎన్నిక ఏకగ్రీవం అయింది. కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడిగా విశిష్ట సేవలు అందించిన గడ్డం క్రాంతి ఏకగ్రీవం కావడంతో గ్రామంలో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం క్రాంతి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు, శీను బాబు మరియు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

**-మండల వ్యవసాయ అధికారి రాజు**

బయ్యారం,డిసెంబర్8,ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా మౌలిక సౌకర్యాలు కల్పించాలని మండల వ్యవసాయ అధికారి కే.రాజు అన్నారు. సోమవారం మండలంలోని గంధంపల్లిలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



తూకం విధానం, తేమ కొలిచే పరికరాల పనితీరు, గన్ని సంచుల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు. సిబ్బంది మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## హనుమాన్ నామస్మరణతో మారుమోగిన కోదండరామాలయం


బయ్యారం,డిసెంబర్8,ప్రభాతవార్త:



బయ్యారం మండల కేంద్రంలోని శ్రీకోదండ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో హనుమాన్ మాలధారులు చేపట్టిన దీక్ష 41రోజు పూర్తిచేసుకున్న సందర్భంగా రామాలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ఇరుముడి కట్టుకొని నృత్యాలు చేసుకుంటూ కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయానికి బయలుదేరారు. రామాలయంలో 32మంది హనుమాన్ స్వాములకు ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనాచార్యులు ఇరుముడి కట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ తరుపున పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి నరేష్‌స్వామి, నాగుస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వరరావు, వైయస్ రెడ్డి, వెంకటేశ్వర రావు, తిరుపతిరావు, ఉప్పలయ్య, మాధవరావు, శ్రీనివాస్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## గుర్తు.. గుర్తుంచుకోవాల్సిందే

బయ్యారం,డిసెంబర్8,ప్రభాతవార్త:



ఎన్నికల నిర్వహణ విధానంలో రోజురోజుకు మార్పులు చోటుచేసుకుంటున్న తరుణమిది. ఒకప్పుడు బ్యాలెట్ పేపర్ ద్వారా మాత్రమే జరిగే ఎన్నికలు కాలక్రమేణా అసెంబ్లీ, లోకసభ ఎన్నికల్లో ఓటింగ్ విధానం ఓటింగ్ యంత్రం (ఈవీఎం)క్రీకారం చుట్టిన తొలిదశలో పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, గుర్తు మాత్రమే ఉండగా ప్రస్తుతం ఫొటో కూడా ముద్రిస్తుండడంతో ఓటర్లకు అభ్యర్థుల ఎంపికలు మరింత సులభతరమైయ్యాయి. అయితే పంచాయతీ ఎన్నికల్లో మాత్రం వేరుగా అనుసరిస్తున్నారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థి పేరు ఉండదు. తెలుగు వర్ణమాల ప్రకారం వరుస సంఖ్య దీనికి ఎదురుగా సదరు అభ్యర్థికి కేటాయించిన గుర్తు ఉంటుంది. సర్పంచ్, వార్డు సభ్యుల బ్యాలెట్‌లలో ఇదే రీతిలో గుర్తులు ఉంటాయి. అంటే పోటీ చేసే అభ్యర్థి పేరు తెలిస్తే చాలనుకుంటే పొరపాటే. అందుకే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గుర్తులను ఓటర్లు గుర్తు ఉంచుకుంటేనే మీకు ఇష్టమైన వారికి ఓటు వేసే అవకాశం ఉంటుంది. అందుకే గుర్తును తప్పకుండా గుర్తుంచుకోవాల్సిందే.

## కురవిలో 3కేజీల గంజాయి పట్టివేత

**-ఇద్దరి వ్యక్తుల అరెస్ట్**

**-రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య**

మహబూబాబాద్ ప్రతినిధి,డిసెంబర్8,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలకేంద్రంలో పోలీసుల తనిఖీల్లో భాగంగా 3కేజీల గంజాయిని పట్టుకున్నట్లు మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య తెలిపారు. సోమవారం సీఐ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కురవి ఎస్సై గండ్రాతి సతీష్, ఎస్సై జయకుమార్ సిబ్బందితో కలిసి కురవి-ఖమ్మం రహదారిపై తనిఖీలు చేస్తున్న క్రమంలో నెంబర్‌ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు తప్పించుకునే ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి నుండి 3కేజీల గంజాయి పట్టుబడ్డట్లు తెలిపారు. నిందితులు కరీంనగర్‌కు చెందిన పటేల్ పవన్‌కృష్ణ, మల్యాలకు చెందిన ఒర్సు చందులుగా గుర్తించినట్లు తెలిపారు. వీరు విశాఖపట్నంలోని అరుకు నుండి తక్కువ ధరకు గంజాయి తీసుకొచ్చి చిన్నచిన్న పాకెట్‌లుగా చేసి మహబూబాబాద్‌లో విక్రయించుకుటకు వస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని పట్టుకున్న ఎస్సై సతీష్, ఎస్సై జయకుమార్, సిబ్బందిని జిల్లా ఎస్పి, డిఎస్పి తిరుపతిరావు, సీఐ సర్వయ్యలు అభినందించారు.



## రాజ్‌కుమార్ జాదవ్‌కు సర్వీస్ బియాండ్ స్టెతస్కోప్ అవార్డు

గార్ల,డిసెంబర్8,ప్రభాతవార్త:



హైదరాబాద్ ఉస్మానియా ప్లాటినం జూబ్లీ హాల్‌లో జరిగిన మిషన్2047 మేక్ ఇండియా నెంబర్ 1 ప్రొఫెషనల్ ఫౌండేషన్ సంస్థవారు డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్ గ్రామీణ ఏజెన్సీ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు ప్రదానం చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై అలుపెరుగని కృషిచేస్తున్నందున డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్‌కు సర్వీస్ బియాండ్ స్టెతస్కోప్ అవార్డును ఎం.పి కృష్ణయ్య, కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణరెడ్డి, రవీందర్‌నాయక్, సత్యనారాయణ, తరుణ్‌జోషి, గౌతంరావు, మందకృష్ణమాదిగ, హరిచరన్, అమర్సింగ్ తిలావత్, కొండ లక్ష్మీకాంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్ మాట్లాడుతూ జీవితాంతం పుట్టిన దేశానికి, రాష్ట్రానికి, పుట్టిన జాతిని ఎన్నటికి మర్చిపోలేనని తన సేవలను గుర్తించి అవార్డు ప్రదానం చేసిన వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుడంతో పాటు తనను నిత్యం ప్రోత్సహిస్తున్న శ్రేయోభిలాషులకు ఈ అవార్డును అంకితం చేశానన్నారు.

## ఎన్నికల పోటీ అభ్యర్థులు ఖరారు

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్9,ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తుది పోరులో నిలిచే అభ్యర్థుల జాబిత విడుదలైంది. మొదటి విడుతలో గూడూరు, ఇనుగుర్తి, మహబూబాబాద్, నెల్లికుదురు మండలాల్లో ఎన్నికలు జరుగనుండగా మొత్తంగా 1240సర్పంచ్ స్థానాలకు, 3498వార్డు స్థానాలకు నామినేషన్‌లు దాఖలు కాగా అందులో చెల్లుబాటు కానివి, ఉపసంహరించుకున్నవి, తిరస్కరించబడినవి, ఏకగ్రీవమైనవి పోగా తుది పోరులో 468సర్పంచ్, 2421వార్డు సభ్యులకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండవ విడుతలో జిల్లాలోని బయ్యారం, చిన్నగూడూరు, దంతాలపల్లి, గార్ల, నర్సింహులపేట, పెద్దవంగర, తొర్రూరు మండలాల్లో 1114సర్పంచ్ స్థానాలకు, 3433వార్డు స్థానాలకు నామినేషన్‌లు దాఖలైయ్యాయి. అందులో చెల్లుబాటు కానివి, ఉపసంహరించుకున్నవి, తిరస్కరించబడినవి, ఏకగ్రీవమైనవి పోగా తుది పోరులో 460సర్పంచ్, 2607వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన కాటారం సర్పంచ్ అభ్యర్థి జాడి మహేశ్వరీ రమేష్

కాటారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి లో గల శ్రీ ఆనంద ధర్మ శాస్త అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప మాల ధారణ స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

గార్ల,డిసెంబర్8,ప్రభాతవార్త:



మండలంలోని నిర్మల హైస్కూల్లో రెండు రోజుల పాటు ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన అండర్ 19రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్-2025 పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలకు చెందిన బాలురు, బాలికల జట్లు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ప్రతి మ్యాచ్ క్రీడా స్ఫూర్తితో ఉత్సాహంతో సాగిన మ్యాచ్‌లు క్రీడాభిమానులను అలరించాయి. అండర్19 విభాగంలో బాస్కెట్‌బాల్ బాలుర, బాలికల మొదటి విజేతగా రంగారెడ్డి జిల్లా విజయం సాధించగా, ద్వితీయ విజేతగా బాలుర విభాగంలో నిజామాబాద్, బాలికల విభాగంలో హైద్రాబాద్ జట్లు గెలుపొందాయి. విజేతలుగా నిలిచిన జట్లుకు ప్రిన్సిపల్ జెన్సి బహుమతులు ప్రధానం చేశారు. రాష్ట్రస్థాయి పోటీలు ఘనంగా ముగించడానికి సహకరించిన జోనల్ సెక్రటరీ గుగులోతు శ్రీను, అసిస్టెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐలయ్య, డిస్ట్రిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, పవన్, శేఖర్, ఫిజికల్ డైరెక్టర్స్, రెఫరీలను, కోచ్‌లను, వాలంటీర్లను ఉపాధ్యాయులను అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ స్మిత, జయశంకర్, ప్రతాపరెడ్డి, కుమారస్వామి, విజయ్‌చందర్, పద్మ, సుందర్‌కుమార్, కళ్యాణి, శ్రీను, హరి, శివకృష్ణ, సురేందర్, జోబి సిస్టర్స్, లిస్సి సెలైన్, ప్రవీణ్, నరేష్, రవి, బాలస్వామి, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దొంగతనంపై కేసు నమోదు

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్8,ప్రభాతవార్త: మహబూబాబాద్ పట్టణంలోని దొంగతనంపై కేసు నమోదు అయినట్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం వారు తెలిపిన వివరాల ప్రకారం రాజోలు గ్రామానికి చెందిన భూక్య పవన్ స్థానిక బంధం చెరువు వద్ద మొబైల్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 6న బాధితుడు షాప్‌లో రూ.3వేలు ఉంచి షాప్ మూసివేసి ఇంటికి వెళ్లాడు. 7న ఆదివారం కావడంతో షాప్‌కు రాకుండా 8వ తేదీన ఉదయం వచ్చి షాప్ తెరిచి పరిశీలించగా షాప్ వెనుకభాగంలో వెంటిలేటర్ పగులగొట్టి ఉన్నట్లు గమనించాడు. లోపల చూడగా మొబైల్‌ఫోన్స్ అన్ని ఉండగా కౌంటర్‌లో ఉంచిన 3వేలు కనబడలేదు. షాప్‌లో దొంగతనం జరిగినట్లు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు.

# వరంగల్ విద్యా అభివృద్ధిపై లోక్ సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**వరంగల్ లో పి ఎమ్‌శ్రీ పథకం, డ్రాపౌట్ల తగ్గింపు, ఎస్ సి/ఎస్ టి విద్యార్థుల స్కాలర్షిప్ల అమలుపై కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై వివరాలు కోరిన ఎంపీ డా.కడియం కావ్య**

*హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 8.*

వరంగల్ జిల్లాలో విద్యా రంగ అభివృద్ధి, పాఠశాలల అప్గ్రేడేషన్, ఉన్నత విద్య, సౌకర్యాలు, ఎస్ సి/ఎస్ టి విద్యార్థుల స్కాలర్షిప్ల అమలుపై కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్ సభలో సమాధానం ఇచ్చారు.కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి రు షా పథకం కింద 50 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నిధులతో పరిశోధన కేంద్రాలు, ఇన్నోవేషన్ ప్రాజెక్టులు, యువతకు మార్గదర్శకంగా నిలిచే ఎంట్రప్రెన్యూర్షిప్ హబ్‌లు ఏర్పాటు చేయబడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా పిఎం-ఉషా పథకం కింద 56 కోట్లు కాకతీయ విశ్వవిద్యాలయం, హనుమకొండలోని కాకతీయ పురుషుల డిగ్రీ కళాశాల, వడ్డేపల్లిలోని పింగళి మహిళా డిగ్రీ కళాశాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో హాస్టల్‌లు, తరగతి గదులు, ప్రాథమిక సౌకర్యాలు మెరుగుపరచబడతాయన్నారు. పాఠశాలల విషయంలో, వరంగల్ జిల్లాలోని 16 పాఠశాలలను పి ఎం-శ్రీ పథకం కింద ఎంపిక చేసినట్లు మంత్రి ప్రకటించారు. ఇవి ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దబడతాయని తెలిపారు. ఎస్ సి ,ఎస్ టి విద్యార్థులకు ఈ సంవత్సరం తెలంగాణలో రూ.38 కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లు తెలిపారు. వీటిలో వరంగల్‌కు 144 మంది విద్యార్థులకు రూ.0.31 కోట్లు మంజూరయ్యాయి. అదనంగా పిఎం-అజయ్ పథకం కింద కాకతీయ విశ్వవిద్యాలయంలో 450 సీట్ల సామర్థ్యం గల రెండు హాస్టళ్లకు రూ.9 కోట్లు ఆమోదించబడినట్లు మంత్రి వివరించారు.అయితే, 202324లో వరంగల్ జిల్లాలో సెకండరీ స్థాయిలో 22.45!! మంది విద్యార్థులు చదువు మధ్యలోనే మానేయడం తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నదని ఎంపీ డా. కావ్య పేర్కొన్నారు. విద్యార్థులు స్కూల్ వదిలిపెట్టకుండా ఉండేందుకు విద్యాశాఖ మరింత శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. దేశ అభివృద్ధికి అసలైన పునాది విద్యారంగమే అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. విద్యారంగాన్ని బలపరిస్తేనే దేశం ప్రగతి పథంలో దూసుకుపోతుందని అన్నారు. వరంగల్ జిల్లాలో పాఠశాలల అభివృద్ధి, డ్రాపౌట్ల తగ్గింపు, ఎస్ సి ,ఎస్ టి విద్యార్థుల ప్రోత్సాహంపై కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.



# యువ నాయకురాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 8*

రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం వేగంగా సాగుతోంది. ఈ క్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి శివరంపురం, వెంకటేశ్వరపల్లి, సన్నూరు, జయరామ్ తండా, కొండాపురం గ్రామాలను వరుసగా సందర్శించి పార్టీ అభ్యర్థుల విజయం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు..శివరంపురంలో గ్రామస్తులను ప్రత్యక్షంగా కలుసుకున్న ఎమ్మెల్యే గారు, గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల సమర్థ అమలు కోసం కాంగ్రెస్ అభ్యర్థులే సరైన నాయకులని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు..తరువాత వెంకటేశ్వరపల్లి, సన్నూరు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో కూడా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, పల్లెప్రాంతాల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, స్థానికంగా పనిచేసిన, ప్రజలతో మమేకమైన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.జయరామ్ తండా, కొండాపురం గ్రామాల్లో మహిళలు, యువత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ప్రచార కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. గ్రామాల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, విద్యుత్ సమస్యలు, తండా ప్రాంతాల సంక్షేమం వంటి అంశాలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ఈ సమస్యలు ప్రాధాన్యతగా పరిష్కరించబడతాయని వారు భరోసా ఇచ్చారు..ఈ పర్యటనలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువజన శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారానికి ఉత్సాహాన్ని తెచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మంచి ప్రజా మద్దతు లభిస్తున్నదని పార్టీ శ్రేణులు నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నాయి.





# పల్లె పల్లెన కాంగ్రెస్ జెండా ఎగురాలి

**స్థానిక సంస్థలలో కాంగ్రెస్ ను గెలిపించండి: ఎమ్మెల్యే మురళి నాయక్ డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్**

*నెల్లికుదురు, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

స్థానిక సంస్థలలో కాంగ్రెస్ ను గెలిపించండి, గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ అన్నారు.సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఎమ్మెల్యే మురళి నాయక్ , డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ గారి ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా కొనసాగింది, మండలం లో వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే మరియు డిసిసి అధ్యక్షురాలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో పల్లెల్లో అభివృద్ధి జరగలేదని కేవలం గత నాయకుల జేబులు నింపుకున్నారు కానీ అభివృద్ధి చేయలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పే పార్టీ కాదని కాంగ్రెస్ పార్టీ కేవలం చేతల పార్టీ అని అన్నారు.నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని కోరారు..సర్పంచ్ లను భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను గెలిపించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు.10 ఏళ్ల పాలనలో ఒక్క. రేషన్ కార్డు ఇయ్యకుండా ఒక్కరికి అయిన సన్న బియ్యం బువ్వ పెట్టకుండా ఉన్న బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక విలువలు లేవని అన్నారు.. రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత విద్య ,వైద్యంకి పెద్ద పీట వేశారు.ప్రజా ప్రభుత్వంలో పేదలకు అన్ని విధాలుగా అందుకుంటుంది పేదల సంక్షేమ కోసం అనేక అభివృద్ధి పథకాలను అమలు చేస్తు అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న మన ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మండలంలోని ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే వెంట జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ఆయా గ్రామాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# అందరు పోక్సో చట్టం పైన అవగాహన కలిగి ఉండాలి

**షీ టీం, ఏహెచ్టీయూ ఎస్సై రమాదేవి**

*కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):*

ప్రతి ఒక్కరు పోక్సో చట్టం పైన అవగాహన కలిగి ఉండాలని షీ టీం, ఏహెచ్టీయూ ఎస్సై రమాదేవి అన్నారు. కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెంలో ఉన్నటువంటి సురక్ష ఒకేషనల్ కాలేజీలో పోక్సో చట్టంపై, మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై , డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీ టీమ్, ఏహెచ్టీయూ పోలీస్, భరోసా, చైల్డ్ హెల్ప్ లైన్ పాత్రని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై రమాదేవి మాట్లాడుతూ... మహిళల రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై, పిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా మహిళలపై ర్యాగింగ్, ఈవ్ టీసింగ్, ఫాలోయింగ్, కామెంటింగ్, రాంగ్ కాల్స్, రాంగ్ మెస్సేగింగ్, మిస్ బిహేవింగ్, చేసినా,వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వంటి సామాజిక మధ్యమాలలో గాని ఇంకేవిధంగా ఇబ్బంది పెట్టినా అలా చేసిన ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం చర్యలు తీసుకొని మహిళకు, పిల్లలకి న్యాయం జరిగేలా చూస్తూ మరియు మహిళలని, పిల్లలని ఎవరైనా ఏ విదంగా అయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు. బాధితుల వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడును అని తెలిపారు. 18 ఏళ్ళు నిండని పిల్లలపై ఏదైనా ఆగాయిత్యానికి పాల్పడితే పోక్సో చట్టం ద్వారా కఠినమైన చర్యలు తీస్కుంటామని తెలిపారు. మహిళలు, పిల్లలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ 8712682131కి, చైల్డ్ లేబర్స్, చైల్డ్ బెగ్గర్స్, మిస్సింగ్ చిల్డ్రన్, స్కూల్ డ్రాప్ ఔట్స్,1098 కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, షీ టీమ్ ఏఎస్సై నాగయ్య, కాలేజీ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి.....

*కేసముద్రం డిసెంబర్ 8 ప్రభాతవార్త*

ఉప్పరపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిన ఘనత మాదే..... మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ ఎల్లబోయిన సారయ్య సర్పంచ్ ఎన్నికల లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఉప్పరపల్లి గ్రామం నుండి సర్పంచిగా పోటీ చేస్తున్న ఏర్పుల సునీతను ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి .ఆర్.ఎస్ ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత మాదే అని ఉప్పరపల్లి గ్రామంలో రామాలయం..కనకదుర్గమ్మ గుడి., శివాలయం, బొడ్రాయి, నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్, హాస్పిటల్ సబ్ సెంటర్, స్మశాన వాటిక,పకృతి వనం, డంపింగ్ యార్డ్, నర్సరీ, ఇంకుడు గుంతలు, మూడు వాటర్ ట్యాంకులు, హై స్కూల్ కు త్రాగునీటికి సౌకర్యం, రామాలయం ముందు సిసి రోడ్డు పనులు గల్లి గల్లికి సిసి రోడ్ల నిర్మాణం



పలుస వెంకన్న ఇంటి నుండి గాదె నరసమ్మ ఇంటి వరకు అరిగే గోపయ్య నుండి అణువుల శీను వరకు రైతు వేదిక నిర్మాణం దాని చుట్టూ అరిగే అంజయ్య ఇంటి నుండి ఆవుల బాబు ఇంటి వరకు సిసి రోడ్ల నిర్మాణం చాగంటి శ్రీను ఇంటి నుండి హాస్పిటల్ వరకు సిసి రోడ్ల నిర్మాణం. నల్లగాసి భద్రయ్య ఇంటి నుండి పోరెడ్డి రవీందర్ ఇంటి వరకు సిసి రోడ్ల నిర్మాణం.. గుండ గాని సాంబయ్య ఇంటి నుండి ఆవుల ఐలయ్య ఇంటి వరకు సిసి రోడ్డు... నల్లగా సి భద్రయ్య ఇంటిముందు మేరీలు వేయించడం ఎస్ఎల్ఏ వెంకన్న ఇంటి నుండి ఎస్ఎల్ఏ రాజమల్లు ఇంటి వరకు సిసి రోడ్ల నిర్మాణం. బొడ్రాయి నుండి బొడ్రాయి చుట్టూ సీసీ రోడ్ల నిర్మాణం... మిండె లింగయ్య ఇంటి నుండి బ్రహ్మంగారి తండ వరకు డాంబర్ రోడ్డు నిర్మాణం. కంచ కటయ్య పొలం నుండి గోపియా తండా వరకు డాంబర్ రోడ్డు నిర్మాణం.. బతుకమ్మ తల్లి విగ్రహం ఏర్పాటు. ప్రజలకు కళ్యాణ లక్ష్మి ్ర, షాదీ ముబారక్, వృద్ధులకు పింఛన్లు, రైతు బీమా. ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అనునిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆలోచించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏర్పుల సునీతకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు ఐదు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఈసారి యువత ముందుకు వచ్చినందున ఒక్కసారి వారికి అవకాశం కల్పించాలని అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల సునీత మాట్లాడుతూ ప్రజల నిర్ణయం మేరకు పనిచేస్తామని ముఖ్యంగా యువత సహకారం కావాలని అభివృద్ధి అంటే ఏమిటో నిరూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు మద్ది దేవేందర్ సతీష్ రేమో ఏ సల్ల వెంకన్న ఆవుల ఐలయ్య ఏసల్ల స్పందన ఏర్పుల యాకయ్య బిక్షం మంగమ్మ వెంకన్న సందీప్ తదితరులు ఉన్నారు

## సబ్ సెంటర్లు సందర్శించిన డిఎంహెచ్ ఓ

*గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవా*

మ్తండలంలోని తీగలవేణి, బొల్లెపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ సోమవారం సందర్శించారు. ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని గర్భిణీ స్త్రీలకు అవసరమైన అన్ని రకాల సేవలను అందించాలని సిబ్బందిని ఆదేశించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని కోరారు. అసంక్రమిత వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులకు సంబంధించి రోగులను సమయానుకూలంగా స్క్రీనింగ్ చేయాలని, అవసరమైన మందులు అందజేయాలని ఆదేశించారు.సబ్ సెంటర్ ల రికార్డులను, అందులోని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు స్థితిని పరిశీలించారు. అన్ని జాతీయ కార్యక్రమాల్లోని డేటాను ఆన్లైన్ పోర్టల్లో సమయానికి అప్డేట్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. బిఎంహెచ్ఓ అంట మెడికల్ అధికారి రాంబాబు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమ పథకాలే పల్లె ప్రథమ పౌరున్ని గెలిపిస్తాయి

**-కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి**

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*సంగెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

ప్రజా సంక్షేమ పథకాలే పల్లె ప్రథమ పౌరున్ని గెలిపిస్తాయని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరు ప్రకాష్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల సమరంలో భాగంగా సంగెం మండల పరిధిలోని బాల్ నాయక్ తండా, నల్లబెల్లి, నార్లవాయి, ముమ్మిడివరం, మొండ్రాయి, గొల్లపల్లి, పర్లారిగూడ, వీఆర్ఎన్ తండా, కృష్ణానగర్, వంజరపల్లి, చింతలపల్లి, సంగెం, కుంటపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో అద్భుతమైన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తూ వారి కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ ,ఉచిత కరెంటు ,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ,ఇందిరమ్మ ఇండ్లు ,సన్నబియ్యము, మహాలక్ష్మి, గృహ జ్యోతి, యువ వికాసం ,రైతు భరోసా, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను త్వరలోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసి తీరుతారని దీనిపై రాష్ట్ర ప్రజలు ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకూడదని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ప్రేలారోపణలు నమ్మవద్దని వీరు రాష్ట్రంలో పాలన కోల్పోవడంతో గాయిగత్తెరతో మాట్లాడుతున్నారని వారు చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంటర్ ఇచ్చే అంత తీరిక లేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము ఒక క్రమబద్ధీకరణతో ముందుకు పోతుందని నొక్కి చెప్పారు. కెసిఆర్ గత పది సంవత్సరాల కుటుంబ పాలనలో తెలంగాణ ప్రజలకు క్రమబద్ధీకరణమైనటువంటి సంక్షేమ పథకాలు ఏమైనా ఉన్నాయా అంటూ రాష్ట్రంలో ఎక్కడ డబల్ బెడ్ రూమ్ లు ఇచ్చాడు అంటూ, దళితులకు ఇస్తామన్నా మూడు ఎకరాల భూమి ఎక్కడ మాయం అయిపోయిందని, రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రి ప్రస్తావన ఏమైంది అని, నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారని, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఎంతమందికి అయిందని కేవలం ఒక లక్ష రూపాయలు రుణమాఫీ చేయడానికి నాలుగు దఫాలా సంవత్సరం పొడుగునా కొనసాగించి చివరికి లక్ష రూపాయలకు వడ్డీ మిగిలిపోయి తిరిగి ఆ వడ్డీ కట్టాలంటే రైతు కట్టలేక దానినే మళ్లీ తిరిగి రెన్యువల్ చేసుకునే పరిస్థితి దాపురించిందని ఆ రైతుకు మళ్లీ అప్పు ఇవ్వాలంటే ఆ అప్పు కడితేనే తిరిగి కొత్త అప్పు తీసుకునే అవకాశం కలిగేదని ఆయన దుయ్యబట్టారు. ఇంకా వారి పాలనలో చేసిన ప్రజలు ఎంతో ఇబ్బందికి గురయ్యారని ,ఇలా చెప్పుకుంటే ఇంకా ఉన్నాయి కనుకనే వారి విమర్శలకు కౌంటర్ ఇచ్చే అంత సమయం ప్రభుత్వానికి లేదని ఆయన యద్దేవా చేశారు. నేడు జరుగుతున్న స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలకు అధిక నిధులు ఇస్తూ గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతాయన ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంకా పది సంవత్సరాలు పాలనలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తూ స్థానిక ఎన్నికల్లో వార్డు మెంబర్లు సర్పంచ్ల గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సైనికులు లాగా పనిచేస్తూ గ్రామ ప్రథమ పౌరుడు అని పిలిచే సర్పంచ్లను ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొండేటి కొమరారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీనివాసచారి, సంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ముహూర్తాల చందర్రావు, కాంగ్రెస్ మండల నాయకులు సారంగపాణి అంజన్ రావు కందగట్ల నరహరి, జగన్నాథ చారి, ఎం కోటేశ్వర్ రాజ్ కుమార్, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అచ్చ నాగరాజు, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.








# శివ సీతారామాంజనేయ దేవాలయానికి విరాళం

*బచ్చన్నపేట, డిసెంబరు 8 ప్రభాతవార్త :*

మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పైస కిష్టమ్మ



బాలయ్య దంపతులు వారి కుమారులు పైస మల్లయ్య పైస నాగరాజు, శివ సీతారామాంజనేయస్వామి దేవాలయం కు రూ.10,116 విరాళముగా అందించారు. కార్యక్రమంలో బక్కర సిద్దయ్య ఆముదాల మల్లారెడ్డి, నాచగోని సిద్దేశ్వర్, సుంకే కనకయ్య, ఆముదాల మోహన్ రెడ్డి, భూపాల్రెడ్డి, ఇంద్రారెడ్డి, కొన్నే బాలరాజు, మోకు శ్రీనివాస్రెడ్డి, చొప్పరి అంజయ్య, గొట్టే చంద్రమోళి, చొప్పరి మల్లయ్య, నాచగోని ప్రభాకర్, గొలుసుల కనకయ్య, వేములవాడ చంద్రమోళి, ఒగ్గు ఆంజనేయులు, నల్ల శ్రీకాంత్రెడ్డి, బుల్లె సత్తయ్య, సుంకరిరవి, పైస అద్విత్, పైస అభిరామ్, పైస చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చుల నిబంధనలపై అభ్యర్థులకు అవగాహన

*తరిగొప్పుల, డిసెంబరు 8 ప్రభాతవార్త :*

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరు ఎన్నికల ఖర్చుల నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జయశ్రీ అన్నారు. సోమవారం తరిగొప్పుల మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో అభ్యర్థులకోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధానం, అభ్యర్థులు ఖర్చు చేయాల్సిన పరిమితులు, ఎన్నికల నియమావళి తదితర అంశాలను వివరించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 5వేల కంటే తక్కువగా జనాభా ఉన్న గ్రామాలలో సర్పంచ్కు 1.50వేల రూపాయలు వార్డు మెంబర్లకు 30వేల రూపాయలు లోపు ఖర్చుచేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి అభ్యర్థి తీసుకున్న ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ నుంచి మాత్రమే లావాదేవీలు జరపాలన్నారు. అదేవిధంగా ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులతో పాటు ఓడిపోయిన అభ్యర్థులు సైతం ఫలితాలు వెలుబడిన రోజు నుంచి 45రోజుల్లో ఎన్నికల ఖర్చుకు సంబంధించి పూర్తి వివరాలను సమర్పించాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలక అధికారి సూచించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మహిపాల్, ఎంపీడీవో లావణ్య,పోలీస్ సిఐ అబ్బయ్య, ఎస్ఐ శ్రీదేవి, ఎంపిఓ క్రిష్ణ కుమారి, ఎంఏఓ విక్రమ్, ప్రత్యేక నిఘా, జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వందశాతం ఓటింగ్ లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త :**



ఓటరు గుర్తింపు కార్డు (ఓటరు ఐడి) ఒక్కటే ప్రధానం కాదని, ఎన్నికల సంఘం సూచించిన వివిధ రకాల 18కార్డులను చూపించి కూడా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్బంగా జరిగిన మూడు విడతల ఎన్నికల్లో 90.14శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఈసారి ఎన్నికల్లో వందశాతం ఓటింగ్ కావాలన్నారు. అనంతరం 18రకాల గుర్తింపు కార్డుల వివరాలను వివరించారు. ఆధార్‌కార్డు, పీహెచ్‌సీ ఫోటో, డ్రైవింగ్‌లైసెన్స్, రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థలు, స్థానిక సంస్థలు వీటిలో ఉద్యోగులకు జారీచేసిన ఐడెంటిటీ కార్డులు, బ్యాంకులు/టీఎస్‌సీఎబి/డీసీబీఎస్/కోఆపరేటివ్ సంస్థలు ఉద్యోగులకు ఇచ్చే ఫోటోసహిత ఐడెంటీకార్డులు, హెల్త్‌కార్డులు, ఎన్‌పీఆర్ కింద ఇచ్చే ఐడెంటీ పత్రాలు, కార్మిక మంత్రిత్వశాఖ జారీచేసినటువంటి ఫోటోతోకూడిన ఆరోగ్యబీమా పథకం కార్డు, మాజీ సైనిక ఉద్యోగుల పెన్షన్ పుస్తకం, వితంతు, వృద్దుల పెన్షన్ ఉత్తర్వు ఫోటోతో కూడిన పత్రాలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీచేసిన ఫోటోతోకూడిన గుర్తింపు కార్డు, రేషన్‌కార్డు, ఎస్సీ,ఎస్టీ, బీసీధ్రువపత్రం, స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపుకార్డు, ఆయుధ లైసెన్స్, వికలాంగ ధ్రువపత్రం, పార్లమెంట్, రాజ్యసభ సచివాలయం జారీచేసిన గుర్తింపుకార్డు, పట్టాపాసుపుస్తకం లతోపాటు ఆన్‌లైన్‌లో కూడా వెబ్‌సైట్‌నుంచి కూడా ఓటరు స్లిప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చుని కలెక్టర్ తెలియచేశారు.

## అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**



అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న అధికారికంగా నిర్వహించే "తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం" సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలి పారు.



ఎన్నికల ప్రవర్తనా నియమావళి (లీదిది) నిబంధనలు అమల్లో ఉన్న నేపథ్యంలో నిబంధనలు పాటిస్తూ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, డీఈ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఎన్నికల నిర్వహణకు సంబందించిన ప్రతీ ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల సంఘు నియమ నిబంధనలకు అనుగుణంగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. సోమవారం జనగామ జిల్లా దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా దేవరోప్పుల, కొడకండ్ల, పాలకూర్తి ఎంపీడీఓ కార్యాలయలను సందర్శించి నామినేషన్ స్ర్కూట్ ని ప్రక్రియను పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన నియమ నిబంధనకు లోబడి స్ర్కూటిని ప్రక్రియ జరగాలన్నారు. ఎన్నికల విధులను నిర్వర్తించే అధికారులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమాలని తెలుసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన హ్యాండ్‌బుక్‌ను అందరికి ఇవ్వాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, సీసీ కెమెరాల ఏర్పాటు గురించి పలు సూచనలను ఇచ్చారు. కొడకండ్ల మండలంలోని ఎస్సీ బాలుర, బాలికల హాస్టల్‌ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేసి పరిసరాలను, వంటగదిని, బాలుర విద్యార్థుల గదులను వరిశీలించారు. ఎవ్వటికవ్వుడు శానిటేషన్ చేయించాలన్నారు. తాజా కూరగాయలను, నాణ్యమైన వంట సరుకులను మాత్రమే వాడాలని సూచించారు. చలికాలం సందర్బంగా విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఎంపీడీఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్‌ఎఫ్‌సీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని వినతి

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8 ప్రభాతవార్త :**

ఎస్‌ఎఫ సి విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం విద్యార్థులతో కలిసి కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రంకు పరిపాలన భవనంలోనీ రిజిస్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ సెల్ఫ్ ఫైనాన్స్ విద్యార్థులు గత నెలరోజుల నుండి బయటఉంటూ వారి సొంతడబ్బులతో కాలం గడుపుతున్నారన్నారు. యూనివర్సిటీ హాస్టల్ అకౌంట్‌కి డబ్బులు హాస్టల్‌వసతి కోసం ఒక విద్యార్థి పదివేల నుండి 12వేల వరకు సెండ్ చేశారన్నారు. గతంలో ఈ విషయంపై వీసీ కి కూడా వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై యూనివర్సిటీ హాస్టల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులను పెడుతూ గత నెలరోజుల నుండి హాస్టల్ ఆఫీస్ చుట్టూ తిప్పుతున్నారన్నారు. వెంటనే వీసీ, రిజిస్టర్ స్పందించి ఎస్‌ఎఫ్‌సి విద్యార్థులకు వెంటనే హాస్టల్ వసతి కల్పించాలన్నారు. లేదంటే ఎస్‌ఎఫ్‌ఐ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మల్లేష్, రాహుల్, సూరజ్, సాయి, నాగరాజ్, సందీప్, రాజ్ కుమార్, సాయికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాట్సఫ్ తీన్మార్ మల్లన్న

**- డాక్టర్ తిరునహరి శేషు**

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8 ప్రభాతవార్త :**



ఆత్మహత్య చేసుకొని మరణించిన సాయి ఈశ్వరాచారి కుటుంబాన్ని ఆదుకోటానికి మల్లన్న చేసిన సహాయానికి సర్వత్ర ప్రశంసలు అందుతున్నాయి... మీరు స్పందించిన తీరు ప్రభుత్వానికి ఒక చెంపపెట్టు అని, ప్రభుత్వం స్పందించకపోయినా బాధ్యతగా మీరు స్పందించారని మీకు బీసీ సమాజం తరఫున కృతజ్ఞతలు అని డాక్టర్ తిరునహరి శేషు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరామర్శకు అందరూ ముందుంటారు.. విమర్శలకు కూడా అందరూ ముందుంటారు కానీ సహాయం చేయడానికి చేతులు రావని, ఇటీవల తెలంగాణ విశ్వవిద్యాలయంలోనూ కాకతీయ విశ్వవిద్యాలయంలో పార్ట్ టైం అధ్యాపకులు మరణిస్తే వారికి 50వేల రూపాయల సహాయాన్ని కూడా మల్లన్న చేశారన్నారు. ఎందుకో కానీ కొందరు ఇటీవల మరీ పని కట్టుకొని అవసరం ఉన్నా లేకపోయినా టార్గెట్‌గా మల్లన్నని విమర్శించటం నాకు ఎంత మాత్రం సహేతుకం కాదని, అయినా రాజకీయాలలో ఇవి సహజమేనన్నారు. మరొకసారి మల్లన్న స్పందించిన తీరుకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు డాక్టర్ తిరునహరి శేషు తెలిపారు.

# శ్రీలత వర్సెస్ శ్రీలత

**స్థానిక సంగ్రామానికి సై**

**స్థానిక సమరంలో అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య హోరాహోరీ**

**పట్టు నిలుపుకునే దిశలో అధికార కాంగ్రెస్ అదే రీతిలో ప్రతిపక్ష పార్టీలు**

**సవాలుగా మారిన స్థానిక ఎన్నికలు**

**గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు**

**అధికార పీఠం అధిరోహించేది ఎవరో**

**అంతిమంగా ఓటర్లు పట్టం కట్టబెట్టేది ఎవరికో?**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 8:**



స్థానిక సంస్థల సమరంలో అధికార ప్రతిపక్ష పార్టీలు స్థానిక సంగ్రామానికి సై అంటున్నారు. ఏటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీ జనరల్ మహిళ స్థానం కేటాయించడంతో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి గుడ్ల శ్రీలత దేవేందర్ , బి ఆర్ఎస్ అభ్యర్థిగా కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు, ప్రధానంగా పోటీలో ఉండడంతో ఈ ఎన్నిక అధికార ప్రతిపక్ష పార్టీకి సవాలుగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీలతకు మంత్రి సీతక్క ఆశీస్సులు ఉండగా, కాకులమర్రి శ్రీలత భర్త లక్షీ ్మ నరసింహారావు( లక్ష ్మణ్ బాబు) బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. దీంతో స్థానిక సమరంలో అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య హోరా హోరీగా మారింది. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామంటూ ఇరువురు వాగ్దానాలు చేస్తున్నారు. పట్టు నిలుపుకునే దిశలో అధికార కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుండడంతో, అదే రీతిలో ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయి. దీంతో స్థానిక ఎన్నికలు సవాలుగా మారాయి, అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి సీతక్క ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రచారం నిర్వహిస్తుండగా, ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి తాము అధికారంలో లేనప్పటికీ ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నామని, ప్రజలు అధికారాన్ని కట్టబెడితే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలుపుతామని వాగ్దానం చేస్తున్నారు. గెలుపే లక్ష ్యంగా ప్రధాన పార్టీలు కృషి చేస్తున్నాయి. మొదటి విడత ఎన్నికల్లో భాగంగా ఈ నెల 11న ఎన్నిక జరగనున్న ఎటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీ లో మొత్తం 11397 మంది ఓటర్లు ఉండగా, అందులో మహిళలు 6004 మంది ఓటర్లు ఉండగా ఓటర్లు అధికార పార్టీ పక్షాన నిలుస్తారో ,ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటారో, స్థానిక సమరంలో పై చేయి ఎవరు సాధిస్తా రో, అంతిమంగా ఓటర్లు ఎవరికి పట్టం కట్టబెడతారో వేచి చూడాల్సిందే.